
దృశ్యం
నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే
సెంటర్‌స్ప్రెడ్‌లో

సాక్షి 24|7
చిత్తూరు
శనివారం 19-8-2017

లక్షకో ఇంటి స్థలం...

- రెవెన్యూలో అడ్డగోలు సంపాదన
- అధికార పార్టీ నేతలతో మిలాఖత్
- ప్రభుత్వ భూములు, ఇళ్లస్థలాలన్నీ హాం ఫట్
- ఫ్రీడం ఫైటర్ ఇంటి స్థలమూ కబ్జా ...


స్వాతంత్య్ర సమరయోధునికి చెందిన స్థలం

సాక్షి ప్రతినిధి, తిరుపతి : ఒక్క లీలావతమ్మే కాదు. తిరుపతిలో ఇలాంటి బాధితులు ఎందరో ఉన్నారు. భూ మాఫియా పడగ నీడకు భయపడి పరుగులు తీసిన వారు కొందరైతే, ఎదురు తిరిగి పోరాడుతున్న వారు మరికొందరు. న్యాయం జరగాలంటే చేతినిండా డబ్బుల కట్టలన్నా ఉండాలి లేదా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, మంత్రుల అండైనా ఉండాలి. ఈ రెండూ లేకపోతే బాధితుల గోడు అరణ్య రోదనే. తిరుపతి శివారున

- మిగతా 2లో▶


“



*ఈ ఫొటోలో కనిపించే పెద్దావిడ పేరు లీలావతమ్మ. ఈమె తండ్రి అయిపు కృష్ణారెడ్డి స్వాతంత్య్ర సమరయోధుడు. ఈయనకు ప్రభుత్వం **2007**లో తిరుపతిలోని అక్కారంపల్లి సర్వే నెంబరు **72/12**లో మూడు సెంట్ల విస్తీర్ణంతో ఉన్న **39**ఏ ఖాళీప్లాటును నివాస స్థలంగా ఇచ్చిం ది. ఏడాది తరువాత అంటే..**2008** ఫిబ్రవరి **25**న కృష్ణారెడ్డి తన స్థలాన్ని పెద్ద కుమార్తె లీలావతమ్మకు పసుపు కుంకుమల కింద స్థిరాస్తి దానంగా రాసిచ్చారు. ఆ తరువాత దానిమీద కన్నేసిన ఓ టీడీపీ యువ నేత **2014**లో తిరుపతి తహసీల్దార్‌ను కలిసి ఆయన్ని 'సంతృప్తి పరిచి' ఇదే స్థలానికి ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ పొంది దర్జాగా ఆక్రమించేశాడు. కృష్ణారెడ్డి చనిపోయాక ఆయన కుమార్తె లీలావతమ్మ తండ్రికి ప్రభుత్వమిచ్చిన స్థలం కోసం మూడేళ్లుగా తిరుగుతూనే ఉంది. పట్టించుకున్న అధికారే లేరు. దీంతో న్యాయం కోసం ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ రాసింది. స్పందించిన ప్రధాని కార్యాలయం అధికారులు లీలావతమ్మకు న్యాయం చేయాలని సూచిస్తూ **2016** నవంబరు **25**న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. అక్కడి నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలందాయి. అప్పటి సబ్ కలెక్టర్ హిమాంశు శుక్లా విషయాన్ని సీరియస్‌గా పరిగణించి న్యాయం చేసే క్రమంలో బదిలీ కావడంతో వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ లీలావతమ్మ స్థలం కోసం కన్నీళ్లతో తిరుగుతూనే ఉంది.*


16 లో

సినీ హీరోయిన్ రాశీఖన్నా శుక్రవారం తిరుపతి నగరంలో సందడి చేశారు. అన్నమయ్య సర్కిల్ పద్మావతి కాంప్లెక్స్‌లో బిగ్‌సీ షోరూం ప్రారంభోత్సవానికి వచ్చారు. ఈమెను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె షోరూం బయటకు వచ్చి అభిమానులతో సెల్ఫీ దిగారు.


'డాలర్' తప్పులేదు
11లో

కష్టపడితే సివిల్స్ సాధ్యమే



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రైనీ ఐపీఎస్

తిరుపతి ఎడ్యుకేషన్: కష్టపడి చదివితే సివిల్ సర్వీసుల్లో ఉద్యోగం సాధించడం పెద్ద కష్టమేమి కాదని ఈ ఏడాది సివిల్స్‌లో జాతీయ స్థాయిలో 625వ ర్యాంకు సాధించిన ట్రైనీ ఐపీఎస్ కె.వెంకట అశోక్ తెలిపారు. తిరుపతి కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సివిల్స్‌కు ఎలా సిద్ధం అవ్వాలనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంకట అశోక్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సివిల్స్ సర్వీసు ఉద్యోగాలలో మహిళలకే అధిక అవకాశాలు ఉన్నాయని, ఈ దిశగా విద్యార్థినులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.నాదమునిరెడ్డి పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ వందశాతం సాధించాలి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో తట్టు, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్ వందశాతం తప్పనిసరిగా పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ డీడీ శివశంకర్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వైద్యశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంఆర్ వ్యాక్సిన్లు 70 శాతం మాత్రమే పూర్తయిందన్నారు. వ్యాక్సిన్ వేసిన పిల్లల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎలా నమోదు చేయాలన్న దానిపై అవగాహన కల్పించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామనారాయణరెడ్డి, గణాంకాధికారి రమేష్‌రెడ్డి, డిప్యూటీ డెమో శాంతమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'ముద్ర' పడట్లేదు!

- ఆదిలోనే అటకెక్కిన బయోమెట్రిక్ పరికరాలు
- సిగ్నల్స్ అందక, సాంకేతిక లోపాలతో నమోదుకాని వివరాలు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు	
మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు	4,579
మోడల్ స్కూళ్లు	17
కస్తూర్బా బాలికా విద్యాలయాలు	20
విద్యార్థుల సంఖ్య	5,66,973





బూర్లపల్లి హైస్కూల్‌లో పనిచేయని బయోమెట్రిక్ యంత్రం

పెద్దతిప్పసముద్రం :

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ సమయ పాలన పాటించని అయ్యవార్లకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానానికి ఆదిలోనే అడ్డంకులు ఎదురయ్యాయి. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పరికరాలు ఏర్పాటు చేసి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు వివరాలు నమోదు కాలేదు. సాంకేతిక ఇబ్బందులు, సిగ్నల్స్ అందక పరికరాలు అలంకార ప్రాయంగా మారాయి. విధిలేని పరిస్థితుల్లో అయ్యవార్లు పాతపద్ధతిలోనే వివరాలు నమోదు చేస్తున్నా ఏ ఒక్కరూ స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

బయోమెట్రిక్ లక్ష్యం ఇదీ..

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా సర్కారు పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించడమే గాక ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బయోమెట్రిక్ విధానానికి శ్రీకారం చుట్టింది. అయ్యవార్లు సకాలంలో పాఠశాలకు చేరుకుని పాఠాలు చెబుతారని భావించింది. ఈ నేపథ్యంలోనే బయోమెట్రిక్ పరికరాలు మంజూరు చేసింది.

అమలు ఇలా..

ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక్కో బయోమెట్రిక్ పరికరాన్ని మార్చిలోనే పంపిణీ చేశారు. దీన్ని ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి పకడ్బందీగా అమలు చేసేదిశగా ప్రణాళిక రచించారు. ఆయా పరికరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అనుసంధానం చేశారు. ప్రతి ఉపాధ్యాయుడూ పాఠశాలకు వచ్చిన వెంటనే బయోమెట్రిక్ యంత్రంలో వివరాలు నమోదు చేయాలి. తర్వాత పాఠశాల వదిలి వెళ్లే ముందూ తప్పనిసరిగా నమోదు చేయాల్సిందే.

సకాలంలో హాజరుకాకపోతే..

ఉపాధ్యాయుడు సకాలంలో పాఠశాలకు హాజరై బయోమెట్రిక్‌లో వేలిముద్ర వేయాలి. ఒకవేళ సకాలంలో హాజరుకాకపోతే రెడ్‌జోన్‌లోకి వెళ్తారు. నెలలో మూడుసార్లు ఎవరైనా రెడ్ జోన్‌లోకి వెళితే ఆటోమేటిక్‌గా ఒక రోజు సీఎల్‌గా పరిగణించాల్సి ఉంటుంది.

	ఉపాధ్యాయులు రావాల్సిన సమయం	వెళ్లాల్సిన సమయం
ప్రాథమిక పాఠశాల	ఉ.8.40	సా.3.45
ప్రాథమికోన్నత	8.45	4.20
ఉన్నత, కస్తూర్బా పాఠశాలలు	9.24	4.45

గ్రామీణ ప్రాంతాల్లో నో సిగ్నల్స్

ప్రతి పాఠశాలలోనూ ఆర్భాటంగా బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోతోంది. జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్స్ అందక యంత్రాలు అలంకారప్రాయంగా మారాయి. కొన్ని ముఖ్య పట్టణాల్లో మాత్రం యంత్రాలు పనిచేస్తున్నట్లు సమాచారం. పనిచేయని వాటిని సరిచేయడానికి, సాంకేతిక సమస్యలు పరిష్కరించడానికి జిల్లా కేంద్రంలో కొంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నా వారు సకాలంలో స్పందించడం లేదు. దీనిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని కొందరు ఉపాధ్యాయులే పేర్కొంటుండడం గమనార్హం.

జిల్లా త్రోబాల్ జట్టు ఎంపిక



ఎంపికైన జిల్లా త్రోబాల్ బాలబాలికల జట్లు

తిరుపతి స్పోర్ట్స్ : త్రోబాల్ జిల్లా జట్టును ఎంపిక చేశారు. శుక్రవారం తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎంపిక నిర్వహించారు. రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్ రెడ్డి, జెన్ అకాడమీ అధ్యక్షుడు ఎన్.రాజేష్ ఈ పోటీలను ప్రారంభించారు. బాలికల విభాగంలో సుశీల, తులసి (ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాల), సారంగ, వర్ష (ఎస్‌కేఆర్‌ఎస్ స్కూల్), నందిని, పవిత్ర, సుప్రజ (కేజీబీవీ–రామకుప్పం), కిరణ్మయి, వర్షిని, హితోషిని, నిత్యశ్రీ (కేంబ్రిడ్జి స్కూల్) ఉన్నారు. బాలుర విభాగంలో హరీష్, యాగంటి (నెహ్రూ మున్సిపల్ స్కూల్ తిరుపతి), వంశీనాయక్ (ఎస్వీ జూనియర్ కాలేజ్), నగేష్ నాయక్, విజయ్ దుర్గా ప్రసాద్(ఎస్‌కేఆర్‌ఎస్ స్కూల్), పవన్, బాలాజీ, మహేష్, అఖిల్ (కేంబ్రిడ్జ్ స్కూల్), రాకేష్, లీలాకుమర్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల–తలపుల), రూపేష్‌కుమార్, ఉదయ్, యశ్వంత్, దినేష్(నారాయణ స్కూల్), కమల్ వెంకటేష్(శేషాచల స్కూల్) ఉన్నారు. వీరు ఈ నెల 25వ తేదీన విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొంటారని జెన్ అకాడమీ కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను తోటి విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

లక్షకో ఇంటి స్థలం...

మొదటిపేజీ తరువాయి

ఖాళీగా కనిపించే రెవెన్యూ పోరంబోకు, దేవాదాయ, ఇనాం, మఠం, అటవీ భూములన్నీ భూ కబ్జాదారుల హస్తాల్లో చిక్కుకుంటున్నాయి. అధికార బలంతో కొందరు టీడీపీ పెద్దలు అడ్డూ అదుపూ లేకుండా భూ దందాలకు పాల్పడుతున్నారు. పేదలను బెదిరించి భూములు స్వాధీనం చేసుకునే వారు కొందరైతే ప్రభుత్వ భూములను గుర్తించి రెవెన్యూ వర్గాల సాయంతో ప్లాట్లకు ప్లాట్లు కలిపేసుకునే వారు కొందరు. తిరుపతి శివారు ప్రాంతాలతో పాటు రూరల్ ఏరియాల్లోని అవిలాల, ఓటేరు, మంగళం, దామినేడు, శెట్టిపల్లి, వేదాంతపురం, చెర్లోపల్లి, జీవకోన ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలన్నీ ఆక్రమించేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులతో పరిచయాలున్న చోటా మోటా నాయకులంతా గద్దల అవతారమెత్తి ఖాళీ జాగాలను తన్నుకుపోతున్నారు. బడుగు జనాలను బెదిరించడం, కేసులు పెట్టించి జైల్లోకి పంపుతామంటూ హెచ్చరించడం కొంతమంది పచ్చ నేతలకు అలవాటుగా మారింది. దీంతో ప్రభుత్వ జాగాలకు రాత్రికి రాత్రే రెక్కలొస్తున్నాయి.

ఖాళీగా కనిపిస్తే కబ్జానే...

తిరుపతి చుట్టూ భూముల ధరలు పెరిగాయి. ఒకప్పుడు ఎకరం భూమి విలువ ఇక్కడ రూ.3 కోట్ల వరకూ ఉండేది ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఎకరం ధర రూ. 5 కోట్లు. దీంతో కాస్తంత జాగా దొరికినా కబ్జాదారులు వదలని పరిస్థితి. మంగళం పరిధిలోని చెన్నయ్యకుంట ఏరియాలో ఒకటిన్నర ఎకరం భూమిని టీడీపీ రాష్ట్ర నేత ఒకరు ఆక్రమించేశారు. విషయం తెల్సినా రెవెన్యూ వర్గాలకు అడిగే ధైర్యం లేకుండా పోయింది. చదలవాడ ఇంజినీరింగ్ కాలేజీకి వెనుకనున్న చెరువు స్థలం కూడా పెద్ద మొత్తంలో కబ్జాకు గురైంది. ఈ భూమి విలువ కోట్లల్లోనే. అదేవిధంగా వేదాంతపురం పంచాయతీలోని విలువైన ప్రభుత్వ స్థలాలను స్థానికంగా ఉండే టీడీపీ నేత ఆక్రమించేశాడని సమాచారం. ఓటేరు చెరువు స్థలాన్ని అధికార పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఆక్రమించేశారని వినికిడి. చెర్లోపల్లి, అవిలాల, శెట్టిపల్లి, బొమ్మల క్వార్టర్స్, ట్యాక్సీస్టాండ్ కాలనీ వంటి విలువైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాలకు గురయ్యాయి.

రెవెన్యూ ఉద్యోగులదే కీలకపాత్ర...

ఇదిలా ఉండగా తిరుపతి అర్బన్, రూరల్ కార్యాలయాల్లో పనిచేసే రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వ స్థలాలను అంకణాల్లో అమ్మేస్తున్నారు. లక్ష ఇస్తే చాలు..20 అంకణాల పట్టా ఇచ్చేస్తున్నారని తెల్సింది. బొమ్మల క్వార్టర్సు, అక్కారంపల్లి, మంగళం, డీమార్టు వెనుక, ట్యాక్సీ డ్రైవర్ల కాలనీ వంటి చోట్ల ప్రభుత్వానికి చెందిన స్థలాలను కొంత మంది రెవెన్యూ ఉద్యోగులు ప్లాట్లుగా ధారాదత్తం చేసి పెద్ద మొత్తంలో దండుకున్నారు. గతంలో పనిచేసి తహసీల్దార్‌కు కొంతమంది వీఆర్వోలు, ఆర్ఐలు పూర్తిగా సహకరించి లక్షకో ప్లాటు రాసిచ్చేశారని సమాచారం. పాత రికార్డులను బయటకు తీసి ప్రభుత్వం అధికారికంగా పేదలకిచ్చిన ప్లాట్లు ఎన్ని, ఎక్కడెక్కడన్న విషయాలపై విచారణ జరిపితే రెవెన్యూ ఉద్యోగులు లోపాయికారిగా కట్టబెట్టిన ప్లాట్ల బాగోతం బయటపడే వీలుంది.

రూ.కోటిన్నర భూమిని కాజేశారు



ఎఫ్ఐఆర్ కాపీ కోసం పోలీసు స్టేషన్ ఎదుట పడిగాపులు కాస్తున్న విశ్రాంత సీఐ జయచంద్రరాజు, బాధిత రైతులు

నాగలాపురం: టీడీపీ మండలాధ్యక్షుడు బాలాజీరెడ్డి, తహసీల్దార్ రేణుక ఇద్దరూ కలిసి రూ.కోటిన్నర విలువజేసే 8.77 ఎకరాలను కాజేశారని విశ్రాంత సీఐ జయచంద్రరాజు, రైతులు ఆవుల శ్రీనివాసయాదవ్, నారాయణశెట్టి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ సర్వే నంబర్లతో ఉన్న భూములను తహసీల్దార్ రేణుక బాలాజీరెడ్డి పేరున పొందుపరిచి మోసం చేశారని పేర్కొన్నారు. 50 సంవత్సరాలుగా తమ కుటుంబీకుల అనుభవంలో ఉన్న సర్వే నంబర్ 49/1లోని 2.03 సెంట్లను బాలాజీరెడ్డి పేరున పాసుపుస్తకంలో పొందుపరిచి మోసం చేశారని ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సర్వే నంబర్ 808/3బిలో 1.00 ఎకరం, 809/1లో 0.59 సెంట్లు, 826/1సిలో 0.37 సెంట్లు, 807/1బిలోని 0.97 సెంట్లు, 801/1లో 0.38 సెంట్లు, 801/2లోని 0.79 సెంట్లు, 803/1లోని 0.74 సెంట్లు, 802/2ఎలోని 0.91 సెంట్లు, 802/1లో 0.07 సెంట్లు, 800/2లో 0.92 మొత్తం 6,74 ఎకరాలను కాజేశారని నారాయణశెట్టి ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు ఎఫ్ఐఆర్ ప్రతి ఇవ్వకపోవడంతో రెండుగంటల పాటు పడిగాపులు కాశారు. సీఐ అందుబాటులో లేనందు వల్ల ఎఫ్ఐఆర్ ప్రతిని ఇవ్వలేమని, ఆయన వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పడంతో వారు వెళ్లారు.

చంపుతాడనుకుని చంపేశాం

- వేలూరు వ్యక్తి హత్యలో వీడిన మిస్టరీ
- ముగ్గురు నిందితుల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ సుబ్బారావు, సీఐ వెంకటప్ప తదితరులు

చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరంలోని ఆషాడం వీధిలో పది రోజుల క్రితం హత్యకు గురైన వేలూరు యువకుడు అఫ్రోజ్ హత్య కేసు మిస్టరీ వీడింది. నిందితులు పి.రాజ (26), కె.శరవణ (35), ఆర్.బాలాజి (42)ని స్థానిక టూటౌన్ పోలీసులు శుక్రవారం తోటపాళ్యం వద్ద అరెస్టు చేశారు. డీఎస్పీ ఎన్.సుబ్బారావు, సీఐ కె.వెంకటప్ప విలేకరులకు వివరాలు వెల్లడించారు. వేలూరుకు చెందిన అఫ్రోజ్ గత నెల చిత్తూరుకు వచ్చి వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. రంగాచ్చారివీధిలో కాపురముంటున్న విజయ్, అఫ్రోజ్ స్నేహితులు. ఓ రోజు విజయ్ తన భార్య శిరీషను కొడుతుండగా పక్కింట్లో ఉన్న రాజా అడ్డుకున్నాడు. దీంతో అఫ్రోజ్ తనకొచ్చిన చేతబడి ద్వారా చంపేస్తానంటూ రాజాను పలుమార్లు బెదిరించాడు. రాజా ఇంటి ముందు నిమ్మకాయలు విసరడం లాంటివి చేశాడు. దీంతో తనను అఫ్రోజ్ చంపేస్తాడోనని భావించిన రాజా తన స్నేహితులైన సత్యనారాయణపురానికి చెందిన శరవరణ, రంగాచ్చారివీధికి చెందిన బాలాజీతో కలిసి అఫ్రోజ్‌ను హత్య చేయాలని పథకం పన్నారు. ఈ నెల 9వ తేదీన వాహనంలో వెళుతున్న అఫ్రోజ్‌ను ఆషాడం వీధి వద్ద ఆపి కత్తితో పొడిచి హత్య చేసి పారిపోయారు. తనను గుర్తుపట్టకుండా ఉండటానికి రాజా తిరుమల వెళ్లి గుండు గీయించుకున్నాడు. పోలీసులు వీరి కదలికలపై నిఘా ఉంచి అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఎస్‌ఐలు రవిప్రకాష్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో దొంగకు ఆరు నెలల జైలు

మదనపల్లె క్రైం: ఆటో దొంగకు స్థానిక ఏడీఎంఎం కోర్టు న్యాయమూర్తి జియావుద్దీన్ ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఏపీపీ రామక్రిష్ణ కథనం మేరకు.. మదనపల్లె రామారావు కాలనీకి చెందిన ఎస్.జావీద్(25) స్థానిక ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఉన్న ఆదినారాయణ ఆటో చోరీ కేసులోనూ, ద్విచక్ర వాహన కేసులోనూ నిందితుడుగా ఉన్నాడు. ఇతన్ని పోలీసులు గత ఏడాది అరెస్టు చేశారు. కోర్టులో విచారణ జరిగింది. అతనిపై నేరం రుజువు కావడంతో ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.


జావీద్‌ను సబ్‌జైలుకు పంపుతున్న పోలీసులు

రైతు కష్టం నేలపాలు

- ట్రాక్టర్ బోల్తా, టమాటాలు ధ్వంసం


మార్కెట్ యార్డు ఎదురుగా బోల్తా పడిన ట్రాక్టర్

మదనపల్లె టౌన్ :ట్రాక్టర్ బోల్తా పడడంతో టమాటాలు నేలపాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం మదనపల్లెలో జరిగింది. బాధితుల కథనం మేరకు.. చౌడేపల్లెకు చెందిన రైతు ఓబుల్‌రెడ్డి టమాటాలను 250 క్రేట్లలో నింపి అదే ఊరికి చెందిన మునిరాజ ట్రాక్టర్‌లో మదనపల్లెలోని మార్కెట్‌కు బయలుదేరాడు. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె ప్రధాన గేటు ఎదురుగా లోనికి వెళ్లే సమయంలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ భాను(30)కు స్వల్ప గాయాలయ్యాయి. టమాటాలు రోడ్డుపై పడిపోవడంతో సుమారు సగం కాయలు విక్రయానికి పనికిరాకుండా పోయాయి. క్రేటు రూ.1000 అమ్ముడు పోతున్న సమయంలో ఇలా జరగడంతో ఆ రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. బాధితునికి ప్రభుత్వం ఆర్థిక సాయంతో ఆదుకోవాలని స్థానికులు కోరారు.

సెంటర్ స్ట్రీట్ లైట్ల ప్రారంభం


లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

తిరుపతి తుడా :తిరుపతి నగర పాలక సంస్థ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ స్ట్రీట్ లైటింగ్ సిస్టమ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. గల్లా అరుణకుమారి మనవడు పెళ్లికి హాజరైన సీఎం రేణిగుంట రోడ్డు మార్గాన తిరుపతికి వస్తూ రాత్రి 9 గంటల సమయంలో లైటింగ్ సిస్టమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రేణిగుంట రోడ్డులోని టీటీడీ ఆర్చి నుంచి కార్పొరేషన్ పరిధివరకు 2.10 కిలోమీటర్ల మేర రూ.1.26 కోట్లతో 176 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సత్యప్రభ, తుడా చైర్మన్ నరసింహాయాదవ్, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, బీఎల్ సంజయ్, శ్రీధర్‌వర్మ, నీరలం బాలాజీ, కార్పొరేషన్ ఎస్ఈ సుధాకర్‌రావు, ఎంఈ జానీ, ఏఈ నరేంద్ర పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్ట్

- ప్రతీకారంతోనే హత్య
- డీఎస్పీ శంకర్ వెల్లడి


నిందితుల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ శంకర్

చౌడేపల్లె : సోమల మండలం నెల్లిమంద గొల్లపల్లె వద్ద ఈ నెల 6వ తేదీ జరిగిన వెంకటసిద్దులు హత్య కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శంకర్ తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ రవీంద్ర, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గొల్లపల్లెకు చెందిన వెంకటసిద్దులు(63)కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పెద్దకుమార్తె సిద్దమ్మను నంజంపేట గొల్లపల్లెకు చెందిన రెడ్డెప్ప కుమారుడు సుధాకర్‌కు ఇచ్చి వివాహం చేశారు. గత ఏడాది సుధాకర్ తండ్రి రెడ్డెప్ప మృతిచెందాడు. దీనికి మామ వెంకటసిద్దులు క్షుద్ర పూజలు, చేతబడి చేయడంతోనే చనిపోడాడని సుధాకర్ అనుమానించాడు. అతన్ని హత్య చేసి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో వెంకటసిద్దులు ఈ నెల 6న నెల్లిమంద గొల్లపల్లె వద్ద పొలంలో సుధాకర్, అతని అక్క కొడుకు కలికిరి మండలం గుట్టపాళ్యంగొల్లపల్లెకు చెందిన రెడ్డెప్పతో కలిసి వెంకటసిద్దులు వద్దకు వెళ్లారు. మొదట కొయ్యతో తలపై మోదారు. అతను కింద పడిపోవడంతో కొడవలితో ఇద్దరు కలిసి విచక్షణారహితంగా దాడిచేసి వెంకటసిద్దులును హత్య చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విచారణలో సుధాకర్ పగతోనే మామను హత్య చేసినట్టు తేలింది. ఈ నేపథ్యంలో నిందితులను అరెస్టు చేసినట్టు డీఎస్పీ శంకర్ తెలిపారు. కేసును చేధించిన సీఐ రవీంద్ర, ఎస్ఐ లక్ష్మినారాయణ, సిబ్బంది మనోహన్, లీలామోహన్, మునిసుందరంను డీఎస్పీ అభినందించారు.

ఆత్మహత్యా యత్నం కేసులో ఒకరికి జైలు

తిరుపతి లీగల్: ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు తర్వాత మోసం చేశాయనే ఆవేదనతో ఆత్మహత్యకు యత్నించిన కేసులో తిరుపతి బాలాజీ కాలనీకి చెందిన భారతీయ నిరుద్యోగుల పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, న్యాయవాది పి.మాసుమయ్య అలియాస్ మాసం ఇండియాకు కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించింది. ఈ మేరకు తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. గత ఏడాది మార్చి 17వ తేదీన రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం మైదానం సమీపంలో మాసుమయ్య ఫినాయిల్ సేవించాడు. అతని కేకలు విని చుట్టుపక్కల ప్రజలు అతన్ని రుయాకు తరలించారు. దీనిపై తిరుపతి వెస్టు పోలీసులు కేసు నమోదు చేశారు. నిరుద్యోగం, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు యత్నించినట్టు అతను పోలీసులకు తెలిపాడు. కేసును విచారించిన న్యాయమూర్తి అతనికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

బీజేపీ, టీడీపీ మోసం చేశాయి

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ మోసం చేశాయని మాసుమయ్య మీడియాకు తెలిపారు. శిక్ష పడినందుకు భయపడనని, ఇద్దరు నాయకులు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

- నేల కొరిగిన భారీ వృక్షం
- ధ్వంసమైన మూడు ఇళ్లు
- విరిగిన విద్యుత్ స్తంభాలు
- రూ. 2 లక్షలు నష్టం


నేలకొరిగిన భారీ వృక్షం


ధ్వంసమైన సింగమాల నాగరాజు గృహం



విరిగిపోయిన విద్యుత్ స్తంభం

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలంలోని ఉడమలపాడు పంచాయతీ పరిధిలోని శెనగలమిట్టలో గురువారం అర్ధరాత్రి భారీ వేప చెట్టు నేల కొరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. మూడు ఇళ్లు ధ్వంసమై సుమారు రూ. 2లక్షలు మేర ఆస్థి నష్టం వాటిల్లింది. గురువారం రాత్రి వర్షం కురుస్తుండటంతో అందురూ ఇంటి లోపల నిద్రించారని చెప్పారు. లేకపోతే భారీగా ప్రాణ నష్టం వాటిల్లేదని అన్నారు. ఈ సంఘటనతో చెట్టు సమీపంలో నివసిస్తున్న సింగమాల నాగరాజు, పోలినడిపయ్య, రమణయ్య గృహాలు ధ్వంసమయ్యాయని అన్నారు.భారీ చెట్టు కూలటంతో గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఒరిగిపడిపోయాయన్నారు. విద్యుత్ సరఫరా లేకపోవటంతో తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని వాపోయారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

ఓఆర్‌ఐలో డిప్లమో కోర్సు



సలహామండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఎస్వీయూ వీసీ దామోదరం

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూలోని ప్రాశ్చ్య పరిశోధన స్థానంలో సాయంత్రపు పీజీ డిప్లమో కోర్సు ప్రవేశపెట్టనున్నట్లు వీసీ దామోదరం తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఓఆర్‌ఓ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్సు ప్రారంభించడానికి అవసరమైన సిలబస్, చేరాలనుకునే వారి అర్హత, నిబంధనలు రూపొందించాలన్నారు. తాళ్లపాక వారి శాసనాలు, రాజులు, ఉద్యోగులు తిరుమలకు చేసిన సేవల వివరాలను సిలబస్‌లో చేర్చాలన్నారు. ఓఆర్‌ఐకి బహూకరించిన వివిధ గ్రంథాల క్యాట్‌లాగ్ రూపొందించాలని ఆదేశించారు. మానుమూరి వెంకటశాస్త్రి నిఘంటువును, తంజావూరు అన్నదాన నాటిక పరిష్కార గ్రంథాలను ముద్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సలహామండలి సభ్యులు మేడసాని మోహన్, సత్యనారాయణశాస్త్రి, కృష్ణమూర్తి, దామోదరంనాయుడు పాల్గొన్నారు.

21న టీటీడీ వస్త్రాల వేలం

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఈ నెల 21న టెండర్, వేలం ద్వారా విక్రయించనున్నట్లు మార్కెటింగ్ విభాగం అధికారులు తెలిపారు. ఇందులో కొత్త వస్త్రాలు, రెడీమేడ్‌తో పాటు పాలిస్టర్, నైలాన్, నైలెక్స్ చీరలు, ఓణీలు, పట్టు పంచెలు, కాటన్ చీరలు తొమ్మిది లాట్లు(3507 నంబర్లు) ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు 21వ తేదీలోపు 'టీటీడీ ఈవో' పేరిట తీసిన రూ.2వేల డీడీని సీల్డ్ టెండర్‌తో జతచేసి, తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 0877–2264429, 2264221లకు సంప్రదించాలని కోరారు.

రేపు సంఖ్యా శాస్త్రంపై అవగాహన శిబిరం

చిత్తూరు కలెక్టరేట్: పేరును సంఖ్యా శాస్త్రంతో అదృష్టంగా మార్చుకోవాలనుకున్న వారికి ఆదివారం చిత్తూరులో ఉచిత సంఖ్యా శాస్త్ర శిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ న్యూమరాలజిస్ట్ జగన్నాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పీసీఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రముఖ సంఖ్యా శాస్త్రజ్ఞులు ముదిగొండ గోపీకృష్ణ పాల్గొని పేర్లను అదృష్టంగా మార్చుకునే సలహాలను ఇస్తారని తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ, జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, మేయర్ కటారి హేమలత ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఫొటోగ్రాఫర్స్ బైక్ ర్యాలీ

తిరుపతి కల్చరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల, తిరుపతి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శని వారం ఉదయం 10 గంటలకు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.మోహన్‌రాజ్, డి.అమరనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీ కాలనీలోని ఎస్వీ హైస్కూల్ గ్రౌండ్ నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. అక్కడే కేక్ కట్ చేసి, వేడుకలు జరుపుకోనున్నట్లు తెలిపారు. 11.30 గంటలకు పేదలకు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు యూత్ హాస్టల్లో కెనాన్ 6డీ మార్క్–2 కెమెరా, యప్షన్ పీఎం.520 న్యూ మోడల్ ప్రింటర్స్ ఆవిష్కరించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఫొటోగ్రాఫర్స్ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

23న స్వయం సహాయక రుణాలకు ఇంటర్వ్యూలు

చిత్తూరు అర్బన్: స్వయం సహాయక రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఈనెల 23న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చిత్తూరు కార్పొరేషన్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు 23న పలమనేరు రోడ్డులోని నాగయ్య కళాక్షేత్రంలో హాజరుకావాలని కోరారు. ఉదయం 10 గంటలకు ఎస్సీ, మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్లు, మధ్యాహ్నం 2 గంటలకు ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9849906673కు సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు, రేపు రేడియాలజిస్ట్‌ల వార్షిక సదస్సు

తిరుపతి (అలిపిరి): రేడియాలజిస్ట్‌ల మూడో వార్షిక సదస్సును శని, ఆదివారాల్లో నిర్వహించనున్నట్లు సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దగ్గుబాటి శ్రీహరిరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుచానూరు రోడ్డులోని హోటల్ గ్రాండ్ రిడ్జ్‌లో నిర్వహించనున్న ఈ సదస్సు శనివారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ డాక్టర్ కాకర్ల సుబ్బారావు, రేడియాలజిస్ట్ సంఘం జాతీయ అధ్యక్షుడు భూపేంద్ర అహూజా, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ హాజరవుతారని వెల్లడించారు. ఏపీలోని 13 జిల్లాలకు చెందిన రేడియాలజిస్ట్‌లు హాజరవుతారని పేర్కొన్నారు. ఉదరము, స్త్రీ సంబంధిత వ్యాధులపై చర్చించి, కొత్త వైద్య విధానాలను తెలియజేయనున్నట్లు డాక్టర్ దగ్గుబాటి శ్రీహరిరావు వెల్లడించారు.

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,280
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,795

వెండి

హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,420
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 42.60

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

విమాన ప్రయాణ వేళలు (శనివారం)

హైదరాబాద్– తిరుపతి	స్పైస్ జెట్	ఉదయం	8.10గం.	హైదరాబాద్– తిరుపతి	ఎయిర్ ఇండియా	మధ్యాహ్నం	13.45గం.
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉదయం	8.30గం.	తిరుపతి–హైదరాబాద్	ఎయిర్ ఇండియా	మధ్యాహ్నం	14.20గం.
హైదరాబాద్– తిరుపతి	ట్రూజెట్	ఉదయం	9.00గం.	హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	మధ్యాహ్నం	13.55గం.
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	ఉదయం	9.25గం.	తిరుపతి– హైదరాబాద్	స్పైస్‌జెట్	మధ్యాహ్నం	14.15గం.
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	ఉదయం	10.45గం.	హైదరాబాద్–తిరుపతి	ఎయిర్‌కోస్టా	మధ్యాహ్నం	15.35గం.
తిరుపతి– హైదరాబాద్	స్పైస్ జెట్	ఉదయం	11.10గం.	తిరుపతి–హైదరాబాద్	ఎయిర్‌కోస్టా	మధ్యాహ్నం	16.00గం.
విశాఖపట్నం– తిరుపతి	ఎయిర్ ఇండియా	ఉదయం	11.00గం.	హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	సాయంత్రం.	18.55గం.
తిరుపతి–విశాఖపట్నం	ఎయిర్ ఇండియా	ఉదయం	11.20గం.	తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి	19.15గం.
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	మధ్యాహ్నం	12.20 గం.	హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి	20.20గం.
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	మధ్యాహ్నం	12.45 గం.	తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	రాత్రి	20.45గం.

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
81	91	130	144

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

చిత్తూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

32.8 20/22.4 58°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేలింగ్‌బాజ్ 2



ఉల్లి తెచ్చిన లొల్లి

- రైతు బజారులో నాసిరకం ఉల్లి పంపిణీ
- ఇష్టమైతే కొనండి లేదా వెళ్లండంటున్న వ్యాపారులు
- విక్రయదారుల తీరుపై వినియోగదారుల ఆగ్రహం



రైతుబజారులో ఉల్లి విక్రయదారులతో జనం వాగ్వాదం

చిత్తూరు అగ్రికల్చర్: మార్కెటింగ్ శాఖ అధికారులు పంపిణీ చేస్తున్న ఉల్లిపాయలు నాసిరకంగా ఉండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిలో రూ.23కే ఉల్లిపాయలు అందిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న అధికారుల తీరును ప్రజలు నిలదీస్తున్నారు. చిత్తూరు రైతు బజారులో రెండు రోజులుగా ఉల్లిపాయ పంపిణీ కేంద్రాల వద్ద కొనుగోలుదారులు గొడవలకు దిగుతున్నారు. అధికారులు మాత్రం ఉన్నది ఇవే.. ఇష్టమైతే కొనుక్కోండి.. లేదంటే వెళ్లండం టూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని పలువురు ఆరోపించారు. పక్షం రోజులుగా ఉల్లిపాయలకు జిల్లాలో భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో కిలో ఉల్లిపాయలు ధర రూ.14 నుంచి రూ.40కు చేరింది. ఒక్కసారిగా ఉల్లి ధర పెరగడంతో సామాన్య, పేద ప్రజలకు అధికభారం పడింది. మూడుపూటలా ఉల్లిని కూరల్లో వాడుకోలేని దుస్థితి ఏర్పడింది. దీనిపై సాక్షిలో ఈనెల 16 తేదీన కొన్నా... కోసినా... కన్నీరే అన్న శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మార్కెట్‌శాఖ అధికారులు నో ప్రాఫిట్... నో గైన్ కింద కిలో ఉల్లిపాయలను రూ.23కే అందిస్తామంటూ ప్రకటించారు. దీనికి తోడు కర్నూలు నుంచి 11 టన్నుల మేరకు ఉల్లిపాయలను చిత్తూరుకు తెప్పించి గురువారం నుంచి పంపిణీ చేపట్టా. ఒకరికి రెండు కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నారు.

నాసిరకం పంపిణీ..

కర్నూలు నుంచి తెప్పించిన ఉల్లిపాయలు చూసేందుకు బాగున్నా ఉల్లిగడ్డ లు పూర్తిగా చెడిపోయి ఉన్నాయని, అదేగాక తేమశాతం ఎక్కువగా ఉందని, ఉల్లిపాయలతో పాటు పొట్టు అధికంగా ఉందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. తూకాల్లో కూడా తక్కువ వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఉల్లిపాయలు ఒకటి రెండు రోజులకు మించి నిల్వ ఉంచుకోలేమని వినియోగదారులు చెబుతున్నారు. రైతుబజారులో ఉల్లిపాయలు విక్రయిస్తున్న వారితో మంచిగడ్డలు ఇవ్వాలని వినియోగదారులు కోరినా వారు పట్టించుకోలేదు. దీంతో శుక్రవారం రైతుబజారుకు ఉల్లిపాయల కొనుగోలుకు విచ్చేసిన వినియోగదారులు విక్రయదారులతో వాగ్వాదానికి దిగారు. దీనిపై విక్రయదారులు ఇష్టముంటే కొనండి.. లేదంటే వెళ్లండంటూ దురుసుగా సమాధానం ఇస్తుండడంతో చేసేది లేక వినియోగదారులు నాసిరకం ఉల్లిపాయలను కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక్కడ కొనుగోలు చేసే కన్నా బయట మార్కెట్‌లోనే రూ.40కు కిలో ఉల్లిపాయలు తీసుకోవడమే మేలంటూ ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. ఇకనైనా అధికారులు నాసిరకం ఉల్లిపాయలు కాకుండా మేలు రకం ఉల్లిపాయలను తెప్పించి పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ఎన్ఎంయూ 50వ వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న నాయకులు

చిత్తూరు రూరల్: ఎన్ఎంయూ (ఎంప్లాయిస్ యూనియన్) 50వ వార్షికోత్సవ వేడుకలను స్థానిక ఆర్టీసీ–2 డిపో గేటు ఎదుట ఆ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే కేక్‌కట్ చేసి..స్వీట్లు పంచిపెట్టారు. ఎన్ఎంయూ ప్రారంభం నుంచి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పలువురు పేర్కొన్నారు. యూనియన్ వ్యవస్థాపకులు రామ్మోహన్‌రావ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, రమణరావ్, బి.ఎన్ బాబు, శ్రీకర్‌రెడ్డి, అల్లయ్య, అనురాధ, మంజుల, బాబు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక పారిశుద్ధ్య పనులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ఎంఎస్ఆర్ కూడలి వద్ద నగర పాలక సంస్థ అధికారులు సామూహిక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా నగరాన్ని సుందరంగా ఉంచడానికి అధికారులు ఇటీవల ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో సామూహిక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చిన్నయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



ఎంఎస్ఆర్ కూడలి వద్ద కాలువలు శుభ్రం చేస్తున్న కార్మికులు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 28 మందికి జరిమానా

చిత్తూరు అర్బన్: మద్యంతాగి వాహనాలను నడిపిన కేసులో 28 మందికి జరిమానా విధిస్తూ చిత్తూరు మూడవ అదనపు మేజిస్ట్రేట్ న్యాయస్థానం శుక్రవారం తీర్పునిచ్చింది. చిత్తూరు, పూతలపట్టు ప్రాంతాల్లో గత రెండు రోజులుగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 28 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ.2 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శైలజ తీర్పునిచ్చారు.

నగరంలో నేడు విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో నూతనంగా నిర్మించనున్న సబ్‌స్టేషన్‌కు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తుండడంతో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మునిచంద్ర తెలిపారు. ఈ మేరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంఎస్ఆర్ సర్కిల్, జెడ్పీ ఆఫీసులైన్, కొండమిట్ట సర్కిల్, వినాయకపురం, మిట్టూరు, మధ్యాహ్నం 2గంటల నుంచి 3.30 గంటల వరకు జానకారపల్లె, న్యూట్రీన్ కాలనీ, రామ్‌నగర్‌కాలనీల్లో విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

కాస్త చూడండి

వృథాగా పశువుల నీటి తొట్టెలు



గుడిపాల: వేలాది రూపాయలు వెచ్చించి ప్రతి పంచాయతీలోనూ పశువులకు నీరందించేందుకు నిర్మించిన నీటితొట్టెలు మండలంలో వృథాగా మారాయి. మండలంలోని 27 పంచాయతీల్లో సుమారు 150 నీటితొట్టెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. వీటిని ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించడం జరిగింది. ఒక్కొక్క తొట్టికి రూ.23వేలు వెచ్చించారు. అయితే ఇవన్నీ పాడైపోవడంతో ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరుగా మారింది.

మునిసిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

- జీఓ 279 రద్దు కోరుతూ 22న చలో విజయవాడ

చిత్తూరు అర్బన్: మునిసిపల్ కార్మికులకు పనితీరు ఆధారంగా వేతనాలు చెల్లించాలని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మికులు కోరారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్మిక సంఘ నాయకులు ఎస్.నాగరాజన్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం జీఓ 279ను అమలు చేయాలని చూడటం మంచిదికాదన్నారు. జీవో వల్ల కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో కార్మికులు బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పైగా కార్మికులకు ఉద్యోగ భద్రత కూడా ఉండదన్నారు. ఇప్పటికే పలుమార్లు దీనిపై నిరసనలు వ్యక్తం చేసినా ప్రభుత్వ తీరులో ఎలాంటి మార్పు రావడంలేదన్నారు. జీవో 279ను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 22న మునిసిపల్ కార్మికులతో కలసి చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్మికులంతా విజయవాడకు వచ్చి ప్రభుత్వానికి నిరసన తెలియచేయాలన్నారు. అనంతరం చలో విజయవాడ గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు వాసు, వినాయక, సుకన్య, సుగుణ, రమేష్, రవి, గోపినాద్, ఆర్ముగం, విజయకుమార్, ఉమాపతి, గజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఆదర్శమూర్తి అంబేడ్కర్

• జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాములు, హెచ్‌వై దొర,

తిరుపతి రూరల్: కడుపేదరికం నుంచి ప్రపంచ మేధావిగా ఎదిగిన అంబేడ్కర్ అందరికీ ఆదర్శప్రాయులని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములు కొనియాడారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం విద్యుత్ నిలయంలో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. సమానత్వం కోసం నిరంతరం తపించిన మహనీయుడు అంబేడ్కర్ అని పేర్కొన్నారు. ఉద్యోగుల సహకారంతో దేశంలోనే ఆదర్శవంతంగా డిస్కం పరిధిలో వినియోగదారులకు సేవలను అందిస్తున్నట్లు డిస్కం సీఎండీ హెచ్‌వై దొర తెలిపారు. సామాజిక చైతన్యానికి ఉద్యోగులు కృషి చేయాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. డిస్కం డైరెక్టర్ పుల్లారెడ్డి, ఈడీ వనజ, అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీ.కిరణ్, ప్రెసిడెంట్ శివకుమార్, డిస్కం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వసంతరావు, ధర్మజ్ఞాని, రీజనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మూర్తి, జయరామ్, జనార్దన్‌రావు, సుబ్రమణ్యం, డిస్కం చీఫ్ జనరల్ మేనేజర్లు, అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

బిల్లులేకుండా జీఎస్టీ చెల్లించొద్దు

• సీటీ జేసీ ఓంకార్‌రెడ్డి


ఓంకార్‌రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: వ్యాపారులు, డీలర్లు బిల్లు ఇవ్వకుండా జీఎస్టీ రేటు ప్రకారం మొత్తం చెల్లించాలని కోరితే వినియోగదారులు చెల్లించవద్దని వాణిజ్య పన్నులశాఖ (సీటీ) జాయింట్ కమిషనర్ ఓంకార్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారులు ప్రతి నెలా 20వ తేదీలోపు పన్నులు చెల్లించాలని కోరారు. వినియోగదారులు కొనుగోలుచేసే ప్రతి వస్తువుపై కచ్చితంగా బిల్లు తీసుకోవాలని, జీఎస్టీ టిన్ నంబర్, వస్తువు మొత్తంపై జీఎస్టీ శాతం విలువ ఉంటేనే బిల్లు మొత్తం చెల్లించాలని సూచించారు. వ్యాపారులు ఇష్టానుసారంగా జీఎస్టీ పేరు చెప్పి ధరలు పెంచితే సహించబోమన్నారు. ఎమ్మార్పీ కంటే డీలర్లు అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని చెప్పారు. జీఎస్టీ కింద దాదాపు వంద శాతం డీలర్ల నమోదు జరిగిందని తెలిపారు. సరుకులు సరఫరా చేసే వ్యాపారులకు కచ్చితంగా ఇన్వాయిస్ బిల్లు ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో వాహనాలు తనిఖీలు చేస్తారని చెప్పారు.

గూడుపురాణి!

వరదయ్యపాళెం మండలంలోని చిన్నపాండూరు శోత్రియ భూముల్లో అక్రమ గుడిసెల ఏర్పాటు వెనుక పెద్ద గూడుపురాణి జరుగుతోంది. భూమాఫియాదారులు షికారీలను ముందుకునెట్టి తెర వెనక నుంచి ఆక్రమణల వ్యవహారాన్ని నడుపుతున్నారు. మాఫియా నాయకులకు రూ.5 వేలు అప్పగిస్తే అక్కడ గుడిసె ఏర్పాటు చేసుకోవచ్చు. ఇంటి స్థలం మొదలు సాగుభూమి వరకు తీసిస్తామనే భరోసా ఇస్తుండటంతో ఆ భూములతో ఏ సంబంధంలేని వారు ఎగబడి మరీ గుడిసెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంబించడంతో ఆక్రమణలకు అంతులేకుండాపోతోంది. 20 గుడిసెలతో ప్రారంభమైన ఆక్రమణలు 100 గుడిసెల ఏర్పాటు వరకు వెళ్లింది.


శోత్రియ భూముల్లో అనామకుల ఆక్రమణ (ఇన్‌సెట్‌లో) అక్రమంగా షికారీలు వేసుకున్న గుడిసెలు

• షికారీల పేరుతో అక్రమంగా గుడిసెలు
• శాంతిభద్రతల సమస్యగా మారుతున్న వైనం
• శోత్రియ భూములపై అధికారుల చోద్యం

మా పూర్వీకులు ఇక్కడే ఉండేవారు : షికారీలు

శోత్రియభూముల్లో ఒకచోట 40 ఏళ్ల క్రితం తమ పూర్వీకులు పది కుటుంబాల వారు ఉండేవారని, ప్రస్తుతం గుడిసెలు ఏర్పాటు చేసుకున్న కొందరు షికారీలు చెబుతున్నారు. ఈ ప్రాంతాన్ని నక్కలమిట్ట అని పిలిచేవారని అంటున్నారు. వివిధ కారణాలతో క్రమేణా తమ పూర్వీకులు వలస వెళ్లారని అంటున్నారు. అయితే వీరి ముసుగులో సంబంధంలేని వ్యక్తులు కూడా అక్రమంగా గుడిసెలు నెలకొల్పడం గమనార్హం.

వరదయ్యపాళెం: చిన్న పాండూరు శోత్రియ భూముల్లో అక్రమంగా గుడిసెల ఏర్పాటు శాంతి భద్రతల సమస్యగా మారుతోంది. షికారీల (నక్కలోళ్లు) పేరిట రోజురోజుకూ గుడిసెలు పదుల సంఖ్యలో వెలుస్తున్నా రెవెన్యూ శాఖ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. ఆ భూముల అనుభవదారులుగా ఉన్న స్థానికులు, ఇటీవల అక్రమంగా గుడిసెలు ఏర్పాటు చేసుకుంటున్న స్థానికేతరుల మధ్య ఈ సమస్య చినికిచినికి జటిలమవుతోంది. పది రోజుల క్రితం అనుభవదారులు అక్రమ గుడిసెలు తొలగించేందుకు పూనుకోవడంతో రెండు వర్గాల మధ్య ఏర్పడిన వివాదం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. సమస్య జటిలమవుతున్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడంలేదు.

నేపథ్యమిదీ....

చిన్నపాండూరు పంచాయతీ పాదిరికుప్పం రెవెన్యూలో సర్వే నంబర్లు 1 నుంచి 84 వరకు 1,060 ఎకరాలు శోత్రియ భూములు ఉన్నాయి. చిన్న పాండూరు, వడ్డిపాళెం, పాదిరికుప్పం, రామలక్ష్మమ్మకండ్రిగ గ్రామాలకు చెందినవారు ఈ భూములను ఏళ్ల తరబడి అనధికారికంగా సాగుచేసుకుంటున్నారు. ఈ భూములకు సంబంధించి ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యక్తుల మధ్య కోర్టులో వివాదం జరుగుతోంది. గతంలో ప్రభుత్వానికి అనుకూలంగా కోర్టు తీర్పు వెలువడడంతో సంబంధిత భూములు ప్రభుత్వానికి చెందినవిగా రెవెన్యూ శాఖ బోర్డులు కూడా ఏర్పాటుచేసింది. దీనిపై ప్రైవేటు వ్యక్తులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు.

గుడిసెల ఏర్పాటు తగదు: అనుభవదారులు సంవత్సరాల తరబడి తమ అనుభవంలో ఉన్న భూముల్లో ఉన్న ఫలంగా గుడిసెలు ఏర్పాటుచేయడం తగదని చిన్న పాండూరు ప్రాంత అనుభవదారులు చెబుతున్నారు. అడవిగా ఉన్న భూములను సొంత ఖర్చులతో చదును చేసి సాగులోకి తెచ్చుకున్నామని, ఇప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదంటున్నారు.

ఆక్రమణలు తొలగిస్తేనే...

షికారీలు తమకు పట్టాలు ఇవ్వాలని, అనుభవదారులు షికారీల గుడిసెలు తొలగించాలని రెవెన్యూ శాఖ వారిని కోరుతున్నారు. అయితే అధికారులు మాత్రం ముందు గుడిసెలు తొలగించండి. ఆపైన పూర్వపరాలను పరిశీలించి షికారీలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామంటున్నారు. అందుకు ససేమిరా అంటూ షికారీలు ఆక్రమణలు కొనసాగిస్తున్నారు. ఈ విషయమై స్థానిక వీఆఓ ఇటీవల వరదయ్యపాళెం పోలీస్ స్టేషన్‌లో గుడిసెలు తొలగించేందుకు శాంతి భద్రతలరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

శాంతిభద్రతల సమస్య తేవద్దు

శోత్రియ భూముల్లో అక్రమంగా గుడిసెలు ఏర్పాటుచేసి శాంతిభద్రతల సమస్య తేవద్దు. కోర్టులో కేసు జరుగుతుండడంతో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోలేం. షికారీలకు పట్టాల విషయమై శాంతియుతంగా అభ్యర్థిస్తే ప్రభుత్వ నిబంధనలకు లోబడి న్యాయం చేస్తాం.

–శ్రీనివాసులు, తహసీల్దార్, వరదయ్యపాళెం

తెలంగాణ తరహాలో విలీనం చేయండి


విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జేఏసీ సభలో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

• మూడో పార్టీ విధానం వద్దు
• సమాన పనికి సమాన వేతనం ఇవ్వాండి
• విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ చైర్మన్ కాశీ మధుబాబు

తిరుపతి రూరల్: తెలంగాణ ప్రభుత్వం తరహాలో ఏపీలోని కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థల్లో విలీనం చేసి న్యాయం చేయాలని ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ పి.కాశీమధుబాబు డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు తిరుపతిలో శుక్రవారం బహిరంగ సభ నిర్వహించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలోని ఎనిమిది జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చారు. మధుబాబు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు మూడేళ్లు పూర్తయినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం ఉన్న మూడో పార్టీ విధానం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మూడో పార్టీ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండివైఖరిపై దశల వారీగా ఉద్యమించనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా ఈ నెల 28 వ తేదీ విశాఖపట్నంలో ఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల కాంట్రాక్టు కార్మికులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

వివిధ సంఘాల సంఘీభావం

కాంట్రాక్టు కార్మికుల సభకు పవర్ జేఏసీ, వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, ముస్లిం మైనారిటీ అసోసియేషన్, విద్యుత్ కార్మిక సంఘాలు, అసోషియన్ల నాయకులు మద్దతు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తామని పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సాయిబాబా తెలిపారు. అనంతరం డిస్కం సీఎండీ హెచ్‌వై దొరకు వినతిపత్రం అందించారు. జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు, హారతి, సీతారాం, సుధాకర్, నాగర్జున, హరికృష్ణ, హేమకుమార్, ప్రహ్లాదయ్య పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వులంటే లెక్కలేదా?

• ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి


టీటీడీ కాంట్రాక్ట్ కార్మికులకు మద్దతుగా బైఠాయించిన సీఐటీయూ నాయకులు

తిరుపతి అర్బన్: దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులంటే టీటీడీ అధికారులకు లెక్కలేదా? అని ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. టీటీడీలోని వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమాన వేతనం, టీటీడీలో గాడితప్పిన పాలనను బాగు చేయాలన్న ప్రధాన డిమాండ్లతో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు టీటీడీ పరిపాలనా భవనం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో కార్మికులు పరిపాలనాభవనం లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీటీడీలో పర్మినెంట్ ఉద్యోగులు, కార్మికులతో సమానంగా కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు పనిగంటలకు మించి పనిచేస్తున్నా కనీసవేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ విషయంలో దేశ వ్యాప్తంగా అన్ని వ్యవస్థలకు వర్తిస్తున్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఒక్క టీటీడీకే వర్తించకపోతాయా ? అని ప్రశ్నించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ టీటీడీకి చెందిన పద్మావతి ఏజెన్సీ నిర్వాహకుల నిర్ణయాలతో వందలాది మంది కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగాలు పోగొట్టుకోవాల్సి వచ్చిందని తెలిపారు. బాధితులు 45 రోజులుగా ఆందోళనచేస్తున్నా టీటీడీ అధికారులకు కార్మికుల ఘోష కనబడక పోవడం విడ్డూరమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల నిర్వహించే అన్ని పోరాటాలకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాలసుబ్రమణ్యం, గంగరాజు, నారాయణబాబు, మార్కొండయ్య, నాగరాణి, మోహనరావు, మల్లికార్జున, సుజాతమ్మ, రజని, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీటీడీ ఈఓకు వినతిపత్రం అందజేశారు.

ఆదిని మంత్రి పదవి నుంచి తొలగించాలి


తిరుపతి ఆర్టీసీ బస్టాండు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి ధర్నా చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

తిరుపతి కల్చరల్:

దళిత జాతిని అవమానించిన ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలిగించాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. దళితుల ఐక్యత వర్ధిల్లాలి, మంత్రి ఆదిని సస్పెండ్ చేయాలి, దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ నినాదాలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.రాజేం ద్ర మాట్లాడుతూ దళితుల సంక్షేమమే లక్ష్యమని డప్పాలు కొట్టుకొనే తెలుగుదేశం పార్టీ నేతలు దళితుల్ని అవమానించడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఎంఎస్. మణి మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలిచి ఇప్పుడు వారినే తక్కువ చేసి మాట్లాడడం సరికాదన్నారు. అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న మంత్రి ఆదిపై సీఎం చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఆయనే పరోక్షంగా మాట్లాడిస్తున్నారేమో అన్న అనుమానం కలుగుతోందన్నారు. ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు కోటూరు ఆంజినేయులు, నాయకులు తాళ్లూరి ప్రసాద్, శ్రీరాములు, తంబూర శివకుమార్, జాఫర్, అనిల్, వంశీకృష్ణ, వెంకటేష్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకురాళ్లు కుసుమకుమారి, పునీత, శైలజ అలియాస్ సరస్వతి, సాయికుమారి, లలితమ్మ పాల్గొన్నారు.


బుచ్చినాయుడుకండ్రిగలో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు


పీలేరులో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

మంత్రికి మంచి బుద్ధి ప్రసాదించాలని అంబేడ్కర్‌కు వినతి

యూనివర్సిటీ క్యాంపస్: మంత్రి ఆదినారాయణరెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. దళితులకు వ్యతిరేకంగా మంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దామినేటి కేశవులు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దళితుల ఓట్లతో గెలిచి ఇప్పుడు వారిని కించపరచడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని, వారి మనోభావాలు దెబ్బతినేలా సీఎం నుంచి మంత్రివర్గ సహచరులందరూ వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది దుర్మార్గమని అన్నారు. సీఎంకు దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు వాసు, కార్యనిర్వాహక కార్యదర్శి రామస్వామి, ఇతర నాయకులు వెంకటస్వామి, వెంకటరమణ, మోహన్, ధనుంజయులు, తిరుమలయ్య, వేణుగోపాల్, సుబ్రమణ్యం, హరినాయక్, హరినాథ్ పాల్గొన్నారు.

ఆది.. నోరు అదుపులో పెట్టుకో!

బుచ్చినాయుడుకండ్రిగ: మంత్రి ఆదినారాయణరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కమిటీ మండలాధ్యక్షుడు ఉగ్గుమూడి గురునాథం అన్నారు. దళితులను కించపరుస్తూ మంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుచ్చినాయుడుకండ్రిగలోని మెయిన్ రోడ్డులో శుక్రవారం రాస్తారోకో చేశారు. మంత్రి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ధర్మయ్య, రాఘవయ్య, రమణయ్య, సంజీవయ్య, బాలగురవయ్య, రమణయ్య, పెంచలయ్య, బాలగురునాథం, రంగయ్య పాల్గొన్నారు.

మంత్రిని బర్తరఫ్ చేయాలి

పీలేరు: దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని మంత్రి మండలి నుంచి బర్తరఫ్ చేయాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల ధరణికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పీలేరు అంబేడ్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు ఆయన నియంతృత్వ పోకడలకు అద్దం పడుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబుకు దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆదిని మంత్రి మండలి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి శాశ్వతం కాదని, వచ్చే ఎన్నికల్లో దళితుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. మాల మహానాడు మండలాధ్యక్షుడు గుర్రం నారాయణ, నేతలు ఎన్.సుభాష్, టీ.ఎల్. వెంకటేష్, సాయిసంపత్, సదాశివ, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం చేస్తే పుట్టగతులుండవు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నేతలు


చిత్తూరు కలెక్టరేట్: రైతులకు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి వెంకయ్య, నరసింహులు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట రైతు సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారని, ఆయన ఇచ్చే డబ్బు కనీసం వడ్డీకి కూడా సరిపోలేదని అన్నారు. ఆయన ఇచ్చిన హామీ వల్ల రైతులు ఆర్థికంగా చితికిపోయారని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, నాణ్యమైన విత్తనాలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ గిరీషాకు వినతిపత్రం అందజేశారు. రైతు నాయకులు మనోహర్‌రెడ్డి, ఉమాపతినాయుడు, సుదర్శన్‌నాయుడు, రాజశేఖర్, నాగరాజు, మునిరత్నంనాయుడు పాల్గొన్నారు.

మద్యం దుకాణం ఎత్తేయాలంటూ ఆందోళన


మద్యం షాపు వద్ద ఆందోళన చేస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

రేణిగుంట : స్థానిక పద్మ సినిమా హాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని శుక్రవారం ముస్లింలు నిరసన ప్రదర్శన చేపట్టారు. మద్యం దుకాణం ఏర్పాటుతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని చెప్పినా పట్టించుకోకపోవడం దారుణమని ముస్లిం మతపెద్దలు మండిపడ్డారు. 10 రోజుల్లో దుకాణాన్ని వేరే ప్రాంతానికి మారుస్తామని చెప్పిన యజమాని మాటమార్చడం బాధాకరమన్నారు. అధికారులు జోక్యం చేసుకోని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఎంపీటీసీ సుజాత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హరిప్రసాద్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ నేతలు అమానుల్లా, మునీర్, మహబూబ్ బాష, మహబూబ్‌ఖాన్, సుభాన్, సీపీఎం మండల కార్యదర్శి వెంకటరమణ, జయలక్ష్మి, సీపీఐ మండల కార్యదర్శి తులసీరాజన్ పాల్గొన్నారు.





ఉర్దూ ఖాళీశాల

ఉర్దూ విద్యపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. రాష్ట్రంలో రెండవ అధికార భాషగా ఉన్న ఉర్దూ మీడియం పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోంది. పేరుకే ఉర్దూ కళాశాలలు ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైంది. నాలుగు సంవత్సరాలుగా గెస్ట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేదు. మూడు నెలలుగా పోస్టులు భర్తీకి నోచుకోకపోవడంతో విద్యార్థుల చదవులు దెబ్బతింటున్నాయి. ఈ ఏడాదికి సంబంధించి ఇంత వరకు పాఠ్య పుస్తకాల పంపిణీ కాలేదు.

- ❖ నాలుగేళ్లుగా గెస్ట్‌లెక్చరర్లకు అందని జీతాలు
- ❖ మూడునెలలుగా కళాశాలల్లో భర్తీకినోచుకోని పోస్టులు
- ❖ ఇంకా అందని పాఠ్య పుస్తకాలు
- ❖ దెబ్బతింటున్న విద్యార్థుల చదువులు
- ❖ కళాశాలల్లో అరకొర వసతులే

SAVE URDU

గుర్రంకొండ: ప్రభుత్వం ఉర్దూ కళాశాలలు ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2012–13 ఏడాదికి సంబంధించి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో 40 ఉర్దూ మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసింది. మన జిల్లాలో రెండు కళాశాలలను ఏర్పాటు చేశారు. అందులో ఒకటి గుర్రంకొండలో, మరొకటి మహల్‌లో ఏర్పాటు చేశారు.రాష్ట్రంలోనే రూ.1.15కోట్లతో సొంత భవనం గుర్రంకొండలో నిర్మించారు. మహల్‌లో ఇప్పటికీ కళాశాల ఉర్దూ జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్నారు. రెండు కళాశాలల్లో సుమారు 300మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాక వైఎస్సార్ జిల్లా రాయచోటి నుంచి విద్యార్థినీ, విద్యార్థులు ఈ కళాశాలల్లో చదువుకుంటున్నారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో మొదటిసారిగా ఉర్దూ కళాశాలలో బైపీసీ ఇంగ్లిషు మీడియం గుర్రంకొండలో ప్రారంభించడం గమనార్హం.

గెస్ట్ లెక్చరర్ల ఆకలికేకలు

నాలుగేళ్లుగా ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ (అతిథి) లెక్చరర్లకు ప్రభుత్వం ఇంతవరకు జీతాలు మంజూరు చేయలేదు. గత ఏడాది నుంచి పనిచేస్తున్న పలువురు గెస్ట్ అధ్యాపకులకు జీతాలు అందక పోవడంతో ఆకలికేకలతో అల్లాడుతున్నారు. ఒక్కో గెస్ట్ లెక్చరర్‌కు నెలకు రూ.10 వేలు వంతున జీతం చెల్లించాల్సి ఉంది. నిబంధనల మేరకు కళాశాలలు జూన్ నెలలో ప్రారంభమవుతాయి. గెస్ట్ లెక్చరర్లను మాత్రం అక్టోబరు ఒకటి నుంచి విధుల్లోకి తీసుకుంటారు. వీరి బోధనా పరిమితి ఫిబ్రవరితో ముగుస్తుంది. అంటే ఏడాదిలో కేవలం ఐదునెలలు మాత్రమే వీరితో పనిచేయించుకుంటారు. దీంతో పలువురు గెస్ట్ లెక్చరర్లు కడుపులు మాడ్చుకుని విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఫిబ్రవరి తరువాత విద్యార్థులు పరీక్షలు రాసే వరకు మళ్లీ గెస్ట్‌లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉంటాయి. ఒకవేళ వారు పనిచేసినా జీతాలు మాత్రం రావు.

చాలా పోస్టులు ఖాళీ

నిబంధనల మేరకు ప్రతి కళాశాలలో 24మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉండాలి, గుర్రంకొండలో ప్రస్తుతం ఒక రెగ్యులర్ ప్రిన్సిపల్, ఐదుగురు కాంట్రాక్ట్ అధ్యాపకులు, ఆరుగురు గెస్ట్‌లెక్చరర్ల పోస్టులు ఉన్నాయి. ఫిజికల్‌డెరెక్టర్, లైబ్రేరియన్, కంప్యూటర్ ఆపరేటర్, వాచ్‌మెన్, అటెండర్,స్వీపర్‌తో పాటు ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

దెబ్బతింటున్న చదువులు

ఏళ్ల తరబడి గెస్ట్ లెక్చరర్లకు జీతాలు చెల్లించక పోవడంతో పలువురు మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యా సంవత్సరానికి సంబంధించి అక్టోబర్‌లో ఒకేసారి అర్ధ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ నుంచి సెప్టెంబర్ 30 వరకు గెస్ట్ లెక్చరర్ల పోస్టులు భర్తీచేయకపోవడంతో నాలుగు నెలల పాటు ఆయా పోస్టులకు సంబంధించి తరగతులు జరగవు. అలాంటప్పుడు వారు అర్ధ సంవత్సరం పరీక్షలు ఎలా రాయగలుగుతారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మూలిగే నక్కపై తాటి కాయ పడిందన్న చందంగా అసలే లెక్చరర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఈ ఏడాది ఇంతవరకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు కూడా పంపిణీ చేయలేదు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడునెలలు గడుస్తుండడంతో పూర్వ విద్యార్థుల నుంచి నోటుపుస్తకాలు తీసుకుని చదువుకుంటూ విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. నెలరోజుల్లో అర్ధ సంవత్సరం పరీక్షలు రానుండగా పాఠ్య పుస్తకాలు అందక, అధ్యాపకులు లేక, బోధనేతర సిబ్బంది లేక మొక్కుబడిగా కళాశాలలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

గణితం ఇంతవరకు చెప్పలేదు



గణితం సబ్జెక్టును కళాశాలలో ఇంతవరకు బోధించలేదు. అధ్యాపకులు లేక ఇబ్బంది పడుతున్నాం. అక్టోబర్ వరకు గెస్ట్‌లెక్చరర్లు రారు. దీంతో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి క్లాసులు జరగడం లేదు. అధ్యాపకులను నియమించాలి. **- కలీముల్లా, ఎంపీసీ సెకండియర్, గుర్రంకొండ**

పాఠ్య పుస్తకాలు ఇవ్వలేదు



కళాశాల ప్రారంభమై మూడునెలలు గడుస్తున్నా ఇంతవరకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదు. గత ఏడాది చదువుకున్న విద్యార్థుల వద్ద నోటు పుస్తకాలు తీసుకుని చదువుకుంటున్నాం. అక్టోబర్‌లో అర్ధ సంవత్సర పరీక్షలు రాయాల్సి ఉంది. చదవులు సాగడంలేదు. **- సాహెబ్‌వలీ, బైపీసీ మొదటి సంవత్సరం, గుర్రంకొండ**

కడపు మాడ్చుకుని పనిచేస్తున్నాం



గత ఏడాది నుంచి కడుపుమాడ్చుకొని గెస్ట్‌లెక్చరర్‌గా పనిచేస్తున్నాం. సంవత్సరంలో ఐదునెలలే పని వేతనాలుగా లెక్కిస్తారు. పోనీ అదైనా నెలనెలా ఇస్తారంటే ఇవ్వరు. నెలకు రూ.10 వేలు జీతం అన్నారు. కళాశాలలు ప్రారంభించినప్పటినుంచి ఇంతవరకు ఒక్కరికి కూడా ఒకనెల జీతాన్ని ప్రభుత్వం మంజూరు చేయలేదు.

- సయ్యద్‌బాషా, కామర్స్ గెస్ట్ లెక్చరర్



ప్రత్యేక రంగం[illegible] గుర్తించాలి

ఫొటోగ్రఫీ వృత్తిగా వే[illegible] మంది జీవనం సాగిస్త[illegible] ఫొటో గ్రఫీని ఒక ప్రత[illegible] గుర్తించి సదుపాయలు[illegible] ప్రభుత్వం చర్యలు తీ[illegible] ఫొటోగ్రఫీ కార్మికులకు[illegible] మంజూరు చేసి ఆదుకో[illegible] స్థలాలు, హెల్త్ కార్డుల[illegible] కల్పించాలి.

- పి.మోహన్‌రాజ్, అ[illegible] తిరుపతి, తిరుమల ఫ[illegible] అసోసియేషన్, తిరుప[illegible]

50 ఏళ్లకు [illegible]


50 ఏళ్లకుపైగా ఫొటో[illegible] గ్రఫీ నేర్చుకునిఇదే [illegible] ప్రింట్ ఖరీదై పోయ[illegible] గ్రాఫర్స్‌కు ప్రభుత్వ[illegible]

ఎస్.రాజా, రాజా ఫ[illegible] తిలక్‌రోడ్డు, తిరుప[illegible]



...మురళి, చిత్తూరు





నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

World Photography Day

దృశ్యం

Click .. Click .. Click ..

...గా

...లాది
...స్తున్నారు.
...్యేక రంగంగా
...ం కల్పించేందుకు
...సుకోవాలి.
...ం రుణాలు
...ోవాలి. ఇంటి
...ు వంటివి

...ధ్యక్షుడు,
...ొటోగ్రాఫర్స్
...తి







...పైగా ఇదే వృత్తిలో ..

...ో స్టూడియోను నిర్వహిస్తున్నా.. పదేళ్ల వయస్సులోనే ఫొటో
...వృత్తిగా జీవనం సాగిస్తున్నాను. నేటి సాంకేతిక ప్రపంచంలో ఫొటో
...ాయి. స్టూడియోల నిర్వహణ భారంగా మారుతోంది. ఫొటో
...ం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి.

...ొటో స్టూడియో,
...తి

● ఫొటోలు : ఐ. సుబ్రమణ్యం, తిరుపతి





● మోహనకృష్ణ, తిరుమల

ఫొటోగ్రఫీలో సాంకేతికత విప్లవాత్మక మార్పులు తెస్తోంది. భుజాన మోసుకుని.. సూర్యుని వెలుగులో ఫొటోలు తీసే ఫీల్డ్ కెమెరాల శకం నుంచి అరచేతిలో ఇమిడిపోయే డిజిటల్ కెమెరాల్లో సెల్ఫీలు బంధించే స్థాయికి సాంకేతికత అభివృద్ధి చెందింది. కెమెరా సెల్ ఫోన్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అత్యాధునిక సాంకేతికతతో పాటు హైరెజల్యూషన్ లెన్స్ ఉంటుండడంతో నేటి యువతరం సెల్ఫీ కెమెరాలతో మురిసిపోతున్నారు.

–తిరుపతి కల్చరల్

విషజ్వరంతో మహిళ మృతి


రమాదేవి(ఫైల్)

కార్వేటినగరం: విష జ్వరంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని గుండుగాని దళితవాడలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు... గుండుగాని దళితవాడలో నివాసమున్న టీ.బాలసుబ్రమణ్యం భార్య టీ.రమాదేవి(45) పది రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె పలు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకుంది. అయినా జ్వరం నయం కాలేదు. గురువారం రాత్రి ఉన్నట్టుండి జ్వరం తీవ్రత పెరిగి మృతి చెందింది. విష జ్వరంతోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులు విలపించారు.

తిరుపతిలో ఆర్గానిక్ ఎరువు ఉత్పత్తి

- ఓ గార్బేజ్ కాన్సెప్ట్‌పై తొలి అడుగు
- కూరగాయల వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు

తిరుపతి తుడా: తిరుపతిలో ఆర్గానిక్ ఎరువు ఉత్పత్తిలో తొలి అడుగుపడింది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా తిరుపతి నగర పాలక సంస్థ వ్యర్థాల నుంచి ఎరువు తయారీకి శ్రీకారం చుట్టింది. 21 రోజుల క్రితం తిరుపతి ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రాయలచెరువు రోడ్డులోని రైతు బజారులో బయోచెస్ట్ మిషన్లు ఏర్పాటు చేశారు. రూ. 16లక్షల వ్యయంతో ఓ గార్బేజ్ కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన ఈ మిషన్ల ద్వారా కూరగాయల వ్యర్థాల నుంచి ఎరువు తయారీ ప్రారంభించారు. శుక్రవారం 21వ రోజు సేంద్రియ ఎరువు బయటకు తీశారు. 20 రోజులుగా 12 టన్నుల కూరగాయల వ్యర్థాలను బయోచెస్ట్ మిషన్‌లో నిల్వచేసి వివిధ రసాయనాలను కలిపారు. బాగా కుళ్లబెట్టడంతో 12 టన్నుల కూరగాయల వ్యర్థాల నుంచి 3 టన్నుల ఆర్గానిక్ ఎరువు తయారు చేశారు. మరో 4 రోజుల పాటు ఈ ఎరువు ఆరబెట్టి ఆపై విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నాణ్యమైన ఎరువు ఉత్పత్తి..

బయోచెస్ట్ మిషన్ల ద్వారా నాణ్యమైన ఆర్గానిక్ ఎరువు తయారు చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ హరికిరణ్ హర్షం వ్యక్తం చేశారు. బయట ప్రాంతాల్లో విక్రయిస్తే కిలో రూ.20 చొప్పున కొనుగోలు చేస్తారని ఆయన చెప్పారు. మార్కెట్ నుంచి కూరగాయల వ్యర్థాల తరలింపు పెద్దసమస్యగా ఉండేదని, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఇక సమస్య ఉండదని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ ప్రాజెక్టును విజయవంతం చేసి తిరుపతి నగర పాలక సంస్థ ప్రత్యేకతను చాటుకుందని తెలిపారు.


యంత్రం నుంచి బయటకు తీస్తున్న ఎరువును పరిశీలిస్తున్న కార్పొరేషన్ కమిషనర్

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ 10th పాస్/Inter/Polytechnic/ ITI/ డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులకు 100% ఉద్యోగ అవకాశం గల నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సులందు Spot అడ్మిషన్ల కొరకు సంప్ర :9347762224. [T-863265]

COACHING

■Free Spoken English Training Starts on 21st August for Admission Contact: Adroit Language Theatre, PrakasamRoad,Tirupati, 7799603405. [T-91]

DIRECT FINAL YEAR

■ Join direct final year & complete your course for Discontinued Students only 10th/12th All Degree, DiP, B.Tech - UGC Universitys. ✆ 9600037090, 9885534311. [T-87]

■ B.A, B.Com, B.LiSc, B.Sc, M.A, M.Com, M.Sc, B.Tech, M.Tech URE Trust, Indian Bank Backside, Bairagipatteda, Tirupati, 7661000079, 09282228679. [T-2676]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4077]

Real Estate

■ తిరుచానూరులో ఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ & తిరుపతిలో Indipendent Double బెడ్‌రూం హౌస్ Approved, Bank Loan సహాయంతో Construction చేసి ఇవ్వబడును.7097000137. [T-2642]

FLAT FOR SALE

■తిరుపతి కేశవాయనగుంట సత్యసాయిబాబా గుడి దగ్గర GMR Residency (New) నందు 2 BHK & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 7382183100, 9900041111. [T-863266]


■UpadhyayaNagar,NearGrandworld, 1310 Sqft, 1435 Sqft Triple/Double Bedroom Flat available for Sale.Rs.2300per Sqft Final Rate.9246998838,9440680880,7893983722 [T-81]

HOUSE FOR SALE

■Independent 2BHK for Construction in Tiruchanoor Townhart Budget 42.00 Lakhs onwards.Contact Cell: 7702463156. [T-2645]


PLOT FOR SALE

■ తిరుపతి ఎయిర్‌పోర్టు కు సమీపంలో మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ హబ్‌కు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 8790196650. [T-863268]



■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■అప్పలాయిగుంట మెయిన్ రోడ్, కాయం గ్రామపంచాయతిలో తుడ అప్రూవల్ ప్లాట్స్ సేల్స్& New House కావాలన్నా వారికి కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. ✆ 8897012799. [T-2644]



■పెరుమాళ్ళపల్లి, తిరుపతి రూరల్ పద్మావతి గార్డన్స్-2 వెంచర్ నందు ప్లాట్ నెం.192లో 50 అంకణములు అమ్మబడును. ✆ 7780477640, 9866375840. [T-5207]

Services

కంప్యూటర్లు



ASTROLOGY




NUMEROLOGY

■ పేరులోఒకఅక్షరం మార్పుద్వారా అదృష్టాన్ని పొందండి. సమస్య ఏదైనా పరిష్కారం ఒక్కటే అదే పవర్ ఆఫ్ న్యూమరాలజీ. డా॥నెహ్రూ, డా॥ కిరణ్‌నెహ్రూ,న్యూమరాలజిస్ట్, 9392426726. [T-863014]



HEALTH CARE



DIABETOLOGIST

■డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటిస్ సంబంధిత సమస్యలు, డయాబెటిక్ పుట్‌కేర్, Diabetic Unhealed wounds, జ్వరం, బి.పి. సం:భవానీ నగర్,తిరుపతి ✆ 0877-2226533. [T-845972]

WEIGHT LOSS



■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14248]

MARRIAGE SERVICES



వధువు కావలెను

■మొదలియార్ : 34, చామనచాయ, 5'9", B.Sc (M.Sc), ఉద్యోగి, 25 వేలు, స్థిరాస్తి గల వరునికి తగిన వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. వివరములతో నేరుగా 93953 98624. [NA-7185]

MARRIAGE CONSULTANCY

■ బలిజ,కమ్మ,రెడ్ల కులస్థులకు, ఇంజనీర్లు,సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, NRI, Govt, 1వ, 2వ పెళ్ళి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యారేజ్, తిరుపతి, 7386784550. [T-2652]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■తేది -2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9కావేరి పుష్కరాలు3రో. 3,500/- (తమిళనాడు),18/9కావేరిపుష్కరాలు5రో. 5,500/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845980]

Wanted

■పీలేరులో బాలికల కళాశాల నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Q: Any Degree with PGDCA/Inter with Certificate Course మంచి జీతం, భోజన వసతి కల్పించబడును. సంప్ర॥ 8332040365 [T-845930]

■ Wanted Sales Executives to work in HDFC Bank at Madanapalli. Contact Cell: 9000119756, 8886120830. [T-863267]

■ Computer Operator and Sales Men (or) Women Required Contact: Madhuri Silver Palace,Srikalahasti, ✆ 9951338666, 08578-221295. [T-863015]

■సరైనఉద్యోగం కోసంఎదురుచూస్తున్నారా! ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలుకల్పించబడును.సంప్ర:Grow Center, Opp.Palani Theatre, R.C. Road, Tirupati,✆9177763174, 7032649950. [T-4081]

■**Wanted Computer Operators.** Compu ter Work. Qlf: Minimum Computer Knowle dge. Sal: 6000/- to 10,000/-. Any info: 9100358988. Renigunta Road (Tirupati). [NA-7184]

■SSN డిఫెన్స్ అకాడమి & SSN ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. తిరుపతి లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595435]

■ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రాలో ఉద్యోగ అవకాశాలు: సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (పీలేరు, శ్రీకాళహస్తి, చిత్తూరు, పలమనేరు, వి.కోట) మెకానిక్స్ & ఎలక్ట్రిషన్ కం ఏసి టెక్నీషియన్, ఫ్లోర్ కంట్రోలర్, క్వాలిటీ కంట్రోలర్, పెయింటర్, సంప్ర: బాలాజీ ఏజెన్సీస్ & ఇండస్ట్రీస్ తిరుపతి ✆ 7729990105, e-mail: venky.mahindra@gmail.com [T-5204]

■శ్రీ బాలజీ ఉడ్‌సైడ్ A/c రెస్టారెంట్ SVC ఏరియా, తిరుమల నందు క్యాషియర్స్, కెప్టన్స్, వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. ✆ 9000202795, 9440277720. [T-5201]

■ MNC Company Jobs in Tirupati Retd & VRS from Central & State Govt. Employees any can apply. Contact Cell: 9642881535. [T-2246]

■ ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, ఎలక్ట్రీషియన్, హౌస్ కీపింగ్, సూపర్‌వైజర్, స్టీవార్డ్స్, కాఫీ మాస్టర్స్ కావలెను. 9676847963. [T-2245]

■తిరుపతిలోనిFitness Instituteలోపనిచేయుటకు అర్హత,అనుభవం కల్గిన యోగా లేడి ట్రైనర్స్, రిసెప్షనిస్ట్, ఇంఛార్జ్‌కావలెను.వ:18-40సం.లోపు, భోజనం & వసతి . స్త్రీలకు మాత్రమే. 9515686264. [T-2656]

■ నెల్లూరు జిల్లా మీనాక్షి పవర్‌ప్లాంట్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, SOలు కావలెను. 8 గం॥, మంచి జీతం + ఉచిత రూమ్స్ కలవు. 94926 34281. [N-847540]

■తిరుపతిలో ఉన్న ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియన్ టిఫిన్ మాస్టర్, చైనీస్ మాస్టర్, గ్రైండింగ్ మాస్టర్, టీ మాస్టర్ & స్టాల్ బాయ్స్ కావలెను. Ph : 99859 52327 [V-581]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



శ్రమిస్తే.. మీరే సైనికుడు


రన్నింగ్‌లో రాటు తేలడానికి శ్రమిస్తున్న అభ్యర్థులు

- ఆర్మీ సెలక్షన్లకు నోటిఫికేషన్ జారీ
- ఈ నెల 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- అక్టోబర్‌లో ఎంపిక


కసరత్తు చేస్తున్న అభ్యర్థులు

భారత సైన్యం సాహస కృత్యాలు చూసినప్పుడు గుండె ధైర్యంతో పొంగిపోతుంది. చలన చిత్రాల్లో హీరో సైనికుడిగా దేశభక్తి గీతాలు ఆలపిస్తే మనమూ సైన్యంలో చేరితో బాగుటుందని పిస్తుంది. అలాంటి అవకాశమే యువత ముందుకు వచ్చింది. ఇంకెందుకు ఆలస్యం.. అర్హులైన అభ్యర్థులు సెలక్షన్‌కు వెళితే సరి.

తిరుపతి ఎడ్యుకేషన్: విజయనగరంలో వచ్చే అక్టోబర్ 3 నుంచి 13వ తేదీ వరకు ఆర్మీలోని నాలుగు విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకోసం నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఇప్పటి నుంచే శారీరకంగా శ్రమించడంతో పాటు పాఠ్యాంశాల్లో నైపుణ్యం సాధిస్తేనే సైనికుడిగా ఎంపికవుతారని నిపుణులు చెబుతున్నారు.

నాలుగు విభాగాల్లో ఎంపిక: ఆర్మీ సెలక్షన్లలో సోల్జర్ క్లర్క్, సోల్జర్ నర్సింగ్, సోల్జర్ స్టోర్‌కీపర్, ట్రేడ్‌మెన్ విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహించనున్నారు. మొదటి మూడు విభాగాలకు తప్పనిసరిగా ఇంటర్(ఎంపీసీ, బైపీసీ) విద్యార్హత ఉండాలి. ఎంపీసీలో 50 శాతం, బైపీసీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలి. ట్రేడ్‌మెన్(చెఫ్, వాషర్‌మెన్, స్టీవార్డ్, టైలర్, ఉడ్‌వర్క్, తాపీ మేస్త్రి)కు పదో తరగతి విద్యార్హత ఉంటే సరిపోతుంది.

అర్హతలు: ప్రతి ఒకరు 165సెంటీ మీటర్లు ఆపై ఎత్తు, 50 కిలోలు ఆపై బరువు కలిగి ఉండాలి. ఛాతి 80 నుంచి 85 సెంటీ మీటర్లు ఉండాలి. 17 సంవత్సరాల 6 నెలల నుంచి 23 ఏళ్ల లోపు ఉన్న వారు మాత్రమే ఈ ఎంపికకు అర్హులు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి

ఆర్మీలో ఉద్యోగాలకు ఈ నెల 22 నుంచి సెప్టెంబర్ 19వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. www.ojinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. ఇక్కడ ఫొటో, పది, ఇంటర్ మార్కుల జాబితా, ఆధార్ కార్డును అప్‌లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తరువాత రిజిస్ట్రేషన్ ఫామ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. సెప్టెంబర్ 19వ తేదీ తరువాత మెయిల్ ద్వారా సమాచారం రాగానే ఇంటర్నెట్‌లో అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులోనే ఏ తేదీలో ఎంపికకు పాల్గొనాలనే సమాచారం ఉంటుంది. ఆ రోజు తప్పనిసరిగా అడ్మిట్ కార్డును తీసుకెళితేనే సెలక్షన్లకు అనుమతిస్తారు.

ఎంపిక ఇలా..

ఎంపిక ప్రక్రియ ఫిజికల్, మెడికల్, రిటర్న్ టెస్టు అనే మూడు విభాగాలుగా నిర్వహిస్తారు. ఫిజికల్‌లో 1,600 మీటర్ల రన్నింగ్, 10 పుల్ అప్స్, 9 అడుగుల లాంగ్ జంప్ తదితర పరీక్షలుంటాయి. వీటిలో ముందు స్థానంలో ఉండే వారికే ప్రాధాన్యత ఇస్తారు. తరువాత వైద్యపరీక్ష జరుగుతుంది. చివరగా జరిగే రాత పరీక్షలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్, జనరల్ నాలెడ్జ్‌లో ప్రశ్నలలో అర్హత సాధించాలి.

జనవరిలో కడపలో సెలక్షన్లు

2018, జనవరి 2 నుంచి 13వ తేదీ వరకు కడపలో సోల్జర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్ విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపిక నిర్వహించనున్నారు. జనరల్ డ్యూటీకి ఎత్తు 167 సెంటీ మీటర్లు, బరువు 50 కిలోలు, ఛాతీ 80 నుంచి 85 సెంటీమీటర్లు, విద్యార్హత పదో తరగతి పాస్(ప్రతి సబ్జెక్టులో 33 శాతం మార్కులు), వయస్సు 17సంవత్సరాల 6 నెలల నుంచి 21 ఏళ్ల లోపు ఉన్న వారు అర్హులు. దీనికి ఇంకా నోటిఫికేషన్ విడుదల కాలేదు.

దేశ సేవకు అవకాశం



దేశానికి సేవ చేయడానికి ఇదో సువర్ణావకాశం. డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. సైనికుడవ్వాలనే తలంపుతో తిరుపతి విద్యానగర్‌లోని ఫ్యూచర్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నాను. నా కలను సాకారం చేసుకోవడానికి కఠోరంగా శ్రమిస్తున్నాను. – నవీన్, పీలేరు

సైనికుడినవుతా



సైనికుడు కావడమే నా చిరకాల కోరిక. ఇందులోనే దేశ సేవ చేసి, జన్మభూమి రుణం తీర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. సరిహద్దులో సైన్యం నిరంతర పహారాతోనే మనం స్వేచ్ఛగా ఉంటున్నాం. సైన్యంలో నేను ఒకడిగా ఉండాలనే కోరికతోనే శిక్షణ తీసుకుంటున్నా. – సుబ్రమణ్యం, కల్లూరు

కష్టపడితే విజయం



ఆర్మీ సెలక్షన్లకు తక్కువ సమయం ఉంది. ఈ సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుని శ్రమిస్తే విజయం సొంతమవుతుంది. ప్రతిరోజూ మైదానంలో రన్నింగ్, పుల్‌అప్స్, లాంగ్ జంప్ వంటి వాటిని సాధన చేయాలి. అలాగే సబ్జెక్టు పరంగా నైపుణ్యం సాధించాలి. ఆర్మీ సెలక్షన్లపై సందేహాలకు 90524 20617 నంబరులో సంప్రదించాలి. –జి.సుబ్రమణ్యం, డైరెక్టర్, ఫ్యూచర్ డిఫెన్స్ అకాడమి, తిరుపతి

రైతులకు చిరుధాన్యాల పంపిణీ

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అనుకూలంగా పంటలు సాగు చేసుకునేందుకు చిరుధాన్యాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయశాఖ జేడీ విజయకుమార్ తెలిపారు. గత ఏడాది కన్నా ఈ సారి సాగు కొంతమేరకు తగ్గిందన్నారు. ఈ ఖరీఫ్‌లో మొత్తం 2లక్షల హెక్టార్లల్లో పంటల సాగును చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇప్పటివరకు రైతులు వేరుశనగ 1.10లక్షల హెక్టార్లు, ఇతర పంటలు 40వేల హెక్టార్లల్లో మాత్రమే సాగు చేశారని చెప్పారు. ప్రస్తుతం వర్షం ఆశాజనకంగా కురుస్తుండడంతో మిగిలిన 67వేల హెక్టార్ల విస్తీర్ణంలో చిరుధాన్యాల సాగుకు చర్యలు తీసుకున్నామన్నారు. అధిక విస్తీర్ణంలో పంటలు సాగవ్వని 47 మండలాల్లో చిరుధాన్యాల విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందుకుగాను ఉలవలు 2 వేల క్వింటాళ్లు, అనప 631 క్వింటాళ్లు, జొన్న 350 క్వింటాళ్లు, అలసంద 629 క్వింటాళ్లు, కంది 383 క్వింటాళ్లు జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు చిరుధాన్యాలను వందశాతం సబ్సిడీతో (ఉచితంగా) పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆధార్ కార్డు ఆధారంగా ఆయా వ్యవసాయ శాఖ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం ద్వారా విత్తనాలను తీసుకోవాలన్నారు. అలాగే రాగి 331 క్వింటాళ్లు, మొక్కజొన్న 800 క్వింటాళ్లు, పశుగ్రాసం 4,141 క్వింటాళ్లు కూడా త్వరలో జిల్లాకు తెప్పించనున్నట్లు వ్యవసాయశాఖ జేడీ తెలిపారు.

డాలర్ తప్పలేదు

సాక్షి, తిరుమల : పదేళ్లకు ముందు టీటీడీని కుదిపేసిన తిరుమల శ్రీవారి బంగారు డాలర్ల కుంభకోణంలో పి.శేషాద్రి అలియాస్ డాలర్ శేషాద్రి తప్పులేదని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. 2006లో మొత్తం 300 శ్రీవారి బంగారు డాలర్లు గల్లంతయ్యాయి. ఈ కుంభకోణం బొక్కసం విభాగం ఉద్యోగి వెంకటాచలపతితోపాటు ఆ విభాగం ఇన్‌చార్జి శేషాద్రి, ఆలయ ఏఈఓ వాసుదేవన్, ఆలయ డిప్యూటీ ఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆరోపణలు ఎదుర్కొన్నారు. కోర్టు కేసులు నడిచాయి. శాఖాపరంగా అనేక విచారణలు కొనసాగాయి. ఆ మేరకు శేషాద్రి, వాసుదేవన్‌పై టీటీడీ శాఖాపరమైన చర్యలు తీసుకుంది. తర్వాత కుంభకోణంలో వెంకటాచలపతిని కోర్టు దోషిగా తేల్చింది. అదే క్రమంలో ఆరోపణలు ఎదుర్కొన్న శేషాద్రి, వాసుదేవన్‌లు కేసు నుంచి నిర్దోషులుగా బయటపడ్డారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. వారిపై టీటీడీ పరంగా అప్పట్లో తీసుకున్న చర్యల్ని నిలిపివేయాలంటు ఉత్తర్వులు జారీ చేసింది.

హైవే పనులు వేగవంతం చేయండి

- కలెక్టర్ ప్రద్యుమ్న


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జాతీయ రహదారుల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రహదారి పనులు వీలైనంత మేరకు మలుపులు లేకుండా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నా రు. చిత్తూరు – బెంగళూరు నాలుగు లేన్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చిత్తూరు–నాయుడుపేట ఆరు లేన్ల రహదారి, మదనపల్లె – తిరుపతి నాలుగులేన్ల రహదారి సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. వీటితో పాటు రహదారుల ఏర్పాటుకు అవసరమైన భూముల సేకరణ పనుల్లో ఎక్కడా సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గిరీషా, చిత్తూరు ఆర్డీఓ కోదండరామిరెడ్డి, జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

పోలీసు వృత్తిని దైవంగా భావించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాజశేఖర్‌బాబు

చిత్తూరు అర్బన్: పోలీసు వృత్తిని దైవంగా భావించి పని చేయాలని చిత్తూరు ఎస్పీ రాజశేఖర్‌బాబు పిలుపునిచ్చారు. ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన మహిళా అభ్యర్థులకు చిత్తూరులోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం(డీటీసీ)లో శుక్రవారం నుంచి శిక్షణ ప్రారంభమైంది. ఎస్పీ ఈ శిక్షణ తరగతులను జ్యోతి ప్రజ్వల చేసి, ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను తండ్రి మాటకు విలువ ఇచ్చి పోలీసు శాఖలోకి వచ్చానని చెప్పారు. ప్రతి ఒక్కరికి జీవితంలో ఎన్నో ఆశలు ఉంటాయని, అవి సాకారం కానప్పుడు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగిలిన ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఏఎస్పీ, డీటీసీ ప్రిన్స్‌పల్ రాధిక మాట్లాడుతూ ఇప్పటివరకు చిత్తూరులో ఐదు బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకున్నాయని, తొలిసారిగా మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటయ్య, దేవదాసు, సుబ్బారావు, రామకృష్ణ, గిరిధర్ పాల్గొన్నారు.

పెద్దిరెడ్డిని కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దిరెడ్డిని కలిసిన నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం తిరుపతి నుంచి చిత్తూరు మీదుగా రైలులో శబరిమలైకు వెళ్తుండగా చిత్తూరు రైల్వేస్టేషన్‌లో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి అయ్యప్ప మాల ధారులకు 200 భోజనం ప్యాకెట్లు అందజేశారు. క్షేమంగా స్వామివారిని దర్శించుకొని రావాలని నాయకులు పెద్దిరెడ్డిని కోరారు. కార్యక్రమంలో నగర కన్వీనర్ చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి జ్యోతిరెడ్డి నాయకులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాణించాలి



ప్రజారోగ్యశాఖ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరాన్ని దేశంలో సుందర నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడానికి అధికారులు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం కోరారు. శుక్రవారం తన చాంబర్‌లో పారిశుద్ధ్య విభాగపు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 4 వేలకు పైగా మునిసిపాలిటీలు పోటీ పడుతున్నాయన్నారు. చిత్తూరును కనీసం టాప్–10లో నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చెత్త రోడ్డుపై కనిపించకుండా ఎప్పటికప్పుడు తీసేయడం, కార్మికులు గుర్తింపు కార్డులు, యూనిఫాం ధరించడం చేయాలన్నారు.

మేయర్ హత్య కేసు 31కి వాయిదా

చిత్తూరు అర్బన్: చిత్తూరు మాజీ మేయర్ అనురాధ, ఆమె భర్త కటారి మోహన్‌ల హత్య కేసు విచారణను ఈనెల 31కు వాయిదా వేస్తూ స్థానిక 9వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. 2015 నవంబరులో జరిగిన జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న చింటూ తదితరులు శుక్రవారం కేసు విచారణకు న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. కేసు విచారణను వాయిదా వేస్తూ న్యాయమూర్తి కపర్ది ఆదేశాలు జారీ చేశారు.

అధికారుల ఫోన్ నంబర్లు..

చిత్తూరు మండల అధికారులు

పేరు	క్యాడర్	సెల్ నెంబర్
శ్రీనివాసన్	ఎంపీడీఓ	9491071328
వి.చంద్రశేఖర్	తహసీల్దార్	9491077018
శ్రీనివాసులు	పౌరసరఫరాల శాఖాధికారి	8500621404
సెల్వరాజ్	ఎంఈఓ	9703721963
గురవారెడ్డి	పీఆర్ ఏఈఈ	9440044143
కిశోర్‌కుమార్	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9100121819
శ్రీకాంత్‌రెడ్డి	వ్యవసాయశాఖ అధికారి	8886612526
రామభద్రనాయుడు	హౌసింగ్ ఏఈ	9440182044
శ్రీహరి	వెలుగు ఏపీయం	9000102547
శరవణ	ట్రాన్స్‌కో ఏఈఈ	9440811829
ఆశరాణి	ఉపాధి ఏపీఓ	7997720351
వినాయక్	వైద్యాధికారి	9701422492
పుష్పలత	ఉద్యానవన శాఖాధికారి	8187890598
రూపశ్రీ	ఆర్టీసీ –1 డీయం	9959225674
కవిత	ఇరిగేషన్ ఏఈఈ	9490842608
రామ్‌లక్ష్మణ్‌రెడ్డి	ఎస్‌ఐ, బీఎన్‌ఆర్.పేట	9440900686
పద్మావతి	పశువైద్యాధికారి	8790997271

దృశ్యం అపురూపం













సందర్భాన్ని శాశ్వతంగా పదిలపరిచేది ఫొటో. అంతటి ప్రాముఖ్యం ఉన్న ఫొటోలను తమ కెమెరాల్లో బంధించే వారు ఫొటోగ్రాఫర్లు. శనివారం అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా సాక్షి చిత్తూరు ఫొటోగ్రాఫర్, రిపోర్టర్లు వివిధ సందర్భాల్లో తీసిన ప్రత్యేక ఫొటోలు మీకోసం..

ర్యాగింగ్ వ్యతిరేక పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

చిత్తూరు కలెక్టరేట్: ర్యాగింగ్‌కు చరమగీతం పాడుదామని వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ప్రభుతేజ, నగర అధ్యక్షులు ధరణీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఆ సంఘం నాయకులు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడే వారిపట్ల అధ్యాపకులు కఠినంగా వ్యవహరించాలన్నారు. కళాశాలల్లో సీనియర్లకు, జూనియర్లకు వేర్వేరు బ్లాక్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, పురందర్, శరత్, నిఖిల్, చిదంబరం, కిరణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

భృతి.. భ్రాంతియేనా..?

- అధికారపార్టీ తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

చిత్తూరు రూరల్: అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వాటి అమలులో ఘోరంగా విఫలమైంది. ఇప్పటికే అనేక వాగ్దానాలు గాలిలోకి కలిసిపోయాయి. రైతు, డ్వాక్రా, రుణాల మాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇలా ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదు. రైతు రుణమాఫీని షరతులతో అమలు చేసిన ప్రభుత్వం చాలా మందికి మొండిచేయి చూపించింది. పరిశ్రమల ఏర్పాటు పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇక మిగిలింది ఇటూ..అటూ అంటే ఏడాది మాత్రమే. ఈ సమయంలో ముఖ్యమంత్రి సాతంత్ర్య దినోత్సవ సభలో నిరుద్యోగ భృతిపై పెదవి విప్పారు. అయితే విధి విధానాల ప్రకటనలో మాత్రం జాప్యం చేస్తున్నారు. దీనిపై చిత్తూరులోని పలువురు నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమలు ఎలా?



నేను ఎంసీఏ, బీఈడీ చేశాను. చదువు పూర్తి చేసి ఐదేళ్లు అవుతోంది. భృతి ఇస్తారని మూడేళ్లుగా ఎదురుచూస్తున్నా. ఇంత వరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నాలుగు రోజుల క్రితం స్వాత్రంత్య దినోత్సవం రోజున భృతి ఇస్తామని మళ్లీ ప్రకటన ఇచ్చారు. ఆ హామీ మాటాల్లోనే ఉంది. ఎలా సర్వే చేస్తారు.. ఎవరికి ఇస్తారు అనే విషయాలు తెలియడం లేదు. ముందు దీనిపై ఓ స్పష్టత ఇస్తే బాగుంటుంది. ఈ తతంతం అంతా అయ్యేలోపు మరో ఎన్నికలు వచ్చేస్తాయేమో..

– గీత, చిత్తూరు

ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నాను..!



ఇంటింటికీ ఒక ఉద్యోగం అన్నారు. ప్రస్తుతం ఆ ఊసే లేదు. పై చదువులు చదివి నిరుద్యోగిగా మిగిలిపోయా. అవమానంగా ఉంది. కనీసం నిరుద్యోగ భృతి అయినా ఇస్తారనుకుంటే అది లేదు. భృతి, ఇంటికో ఉద్యోగం విషయంలో ప్రభుత్వం మాట తప్పడంతో జీవితంపై భరోసా సడులుతోంది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. వీలైనంత త్వరగా భృతిని అమలు చేయాలి.

–కుమార్, చిత్తూరు


మిగిలింది ఏడాదిన్నరే..



ఇకపై భృతి ఇచ్చిన ప్రయోజనం లేదు. ఎందుకంటే ఎన్నికలకు మరో ఏడాదిన్నర కాలం మాత్రమే ఉంది. భృతి ప్రక్రియ అమలకు సంబంధించిన నిబంధనలు అమలు కావలంటే కనీసం ఆరు నుంచి పది నెలలు పట్టవచ్చు. దానికిముందు విధి విధానాలను ఖరారు చేయాల్సి ఉంది. భృతి ఇస్తే ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటింటా ప్రచారం చేయాలని, కార్యాలయాల్లో పనిచేయాలనే అనేక అంశాలు ప్రచారంలో ఉన్నాయి.

– నాగరాజు, చిత్తూరు

గ్రీవెన్స్‌డేకు ఫిర్యాదుల వెల్లువ



ప్రజల సమస్యలను వింటున్న మేయర్ హేమలత

చిత్తూరు అర్బన్: ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కారిస్తామని నగర మేయర్ కటారి హేమలత పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. పలువురి నుంచి అర్జీలు స్వీకరించారు. కార్పొరేషన్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

భూగర్భ జలశాఖ పేరు మార్పు

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా భూగర్భ జలశాఖ పేరును జిల్లా భూగర్భ జలాలు, జలగణన శాఖగా ప్రభుత్వం మార్పు చేసినట్లు ఆ శాఖ డీడీ శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూగర్భ జలశాఖ ఆధ్వర్యంలో ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల స్థితిగతులను మాత్రమే గుర్తించడం జరిగేదని తెలిపారు. అయితే ఇకపై భూగర్భ జలాల స్థితిగతులతోపాటు వాటి గణన కూడా చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కావున శాఖ పేరును కూడా ఆ మేరకు మార్పు చేసినట్లు ఆయన తెలియజేశారు.

వెండితెర	తెలుగు/తమిళం
విజయలక్ష్మి	– నేనే రాజు నేనే మంత్రి
శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– లై
దేవి	– వండర్ ఉమెన్(ఇంగ్లిష్)
చాణుక్య	– ఆనందో్బ్రహ్మ
ఎంఎస్‌ఆర్	– జయ జానకి నాయక
ఆనంద	– రాక్షసి
వెంకటేశ్వర	– పొదువాగ యన్ మనసు తంగం (త)

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్జ్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్జ్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
   1) శ్రీనివాస్ కులకర్ణి
   2) సందీప్ చక్రబర్తి
   3) సోమ్‌నాథ్ భరద్వాజ్
   4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
   1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
   3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
   1) అక్షరాస్యత దశాబ్ది
   2) జీవ వైవిధ్య దశాబ్ది
   3) పేదరిక నిర్మూలన దశాబ్ది
   4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
   1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
   3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
   1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
   3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
   1) ఫ్రాన్స్ 2) జర్మనీ
   3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
   1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
   3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
   1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
   3) అమూల్ థాపర్
   4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
   1) చైనా, జపాన్
   2) మాల్దీవులు, ఫ్రాన్స్
   3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
   1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
   3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
   1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
   3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
   1) సునయన సింగ్ 2) మీరా కుమార్
   3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
   1) రాంశంకర్ కథేరియా
   2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
   4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
   1) ఫ్రాన్స్ 2) ఇటలీ
   3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
   1) కేరళ హైకోర్టు
   2) అలహాబాద్ హైకోర్టు
   3) గుజరాత్ హైకోర్టు
   4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
   1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
   3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
   1) 7.1 2) 7.5
   3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
   1) చైనా 2) అమెరికా
   3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
   1) ఫ్రాన్స్ 2) యూకే
   3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
   1) కెనడా 2) అర్జెంటీనా
   3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
   3) సెయింట్ పీటర్స్‌బర్గ్
   4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
   1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
   3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
   1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
   3) కావ్య శివశంకర్
   4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
   1) పెంటేల హరికృష్ణ (భారత్)
   2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
   3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
   4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
   1) బెంగళూరు ఎఫ్‌సీ
   2) మోహన్ బాగాన్
   3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
   1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
   3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
   1) విరాట్ కోహ్లీ
   2) రవిచంద్రన్ అశ్విన్
   3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
   1) నేపాల్ 2) భారత్
   3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) సెబాస్టియన్ వెటెల్
   2) కిమీ రైకోనెన్
   3) లూయిస్ హామిల్టన్
   4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
   1) చైనా 2) ఇండోనేసియా
   3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
   1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
   3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు


1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:

K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



డబుల్ ధమాకా..



సాధారణంగా పండులో గుజ్జు ఉంటుంది. శుక్రవారం గంగవరానికి చెందిన రమేష్ అనే వ్యక్తి పలమనేరులో ఓ చీని పండు కొన్నాడు. తొలిచి చూడగా అందులో మరోపండు ఉండడం గమనించి ఆశ్చర్యపోయాడు. పండులో పండు ఉండడాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు. *-గంగవరం*

ఆరెంజ్ పుట్టగొడుగు



పుట్టగొడుగులు సాధారణంగా తెలుపు, బూడిద రంగులో ఉంటాయి. ఇవి వర్షాలకు పొలాల్లో, పొదల్లో భూమిలోంచి పుడతాయి. వీటిని ఆహారంగా భుజిస్తారు కూడా. బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో ఓ పుట్టగొడుగు అందర్నీ ఆకర్షిస్తోంది. ఏనుగుమల్లమ్మ ఆలయం వద్ద పుట్టగొడుగు ఆరెంజ్ రంగులో మెరిసిపోతోంది. భూమి పైపొర నుంచి గొడుగు ఆకారం చివరిదాక ఆరెంజ్ రంగుతో పుట్టింది. గొడుగుపైన ఉదయిస్తున్న సూర్యుడిలా కాంతి వెదజల్లుతున్నట్టు కనిపిస్తోంది. మిగిలిన పైభాగం, కాండమంతా ఆరెంజ్ రంగులో ఉంది. శుక్రవారం దీన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు ఆసక్తి చూపారు. *-బి.కొత్తకోట*

బిగ్‌సీ నాలుగో షోరూం ప్రారంభం

- షో రూమ్‌ను ప్రారంభించిన నటి రాశీఖన్నా
- షోరూం ప్రారంభం సందర్భంగా ఆఫర్లు ప్రకటించిన బిగ్‌సీ ఈడీ స్వప్న కుమార్





సామ్‌సంగ్ మొబైల్‌ను ఆవిష్కరిస్తున్న సినీ నటి రాశీఖన్నా, ఈడీ స్వప్నకుమార్, అభిమానులనుద్దేశించి ప్రసంగిస్తున్న రాశీఖన్నా

తిరుపతి కల్చరల్: నగరంలోని అన్నమయ్య సర్కిల్ పద్మావతి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బిగ్‌సీ నాలుగో షోరూంను ప్రముఖ హీరోయిన్ రాశీ ఖన్నా శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు అధునాతన టెక్నాలజీ మొబైల్స్‌ను అందిస్తూ బిగ్‌సీ మొబైల్స్ షోరూంలు మంచి ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు ప్రత్యేకంగా యువత కోరుకొనే సరికొత్త మొబైల్స్‌ను ఎప్పటి కప్పుడు అందిస్తున్న బిగ్‌సీ షోరూం అధినేతలు అభినందనీయులని కొనియాడారు. షోరూం ప్రారంభం సందర్భంగా అందిస్తున్న అద్భుతమైన ఆఫర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొత్త సామ్‌సంగ్ గెలాక్సీ మొబైల్స్‌ను హీరోయిన్ రాశీ ఖన్నా ఆవిష్కరించారు. బిగ్‌సీ షోరూం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వప్నకుమార్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో మొత్తం 157 బిగ్‌సీ షోరూంలు ఉన్నాయని తెలిపారు. మొబైల్స్ రంగంలో నూతనంగా రూపొందించే అధునాతన టెక్నాలజీ మొబైల్స్‌ను ఎప్పటికప్పుడు షోరూంల ద్వారా అందుబాటులోకి తెచ్చి ప్రజాదరణ పొందుతున్నామని తెలిపారు. షోరూం ప్రారంభం సందర్భంగా వినియోగదారులకు డబుల్ ధమాక ఆఫర్స్ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మొబై ల్ కొనుగోలుపై కచ్చితమైన బహుమతి కల్పించామన్నారు. అలాగే కూపన్ల ద్వారా ప్రతి వారం లక్కీడిప్ తీసి గెలు పొందిన వారికి ఆరు ఎల్ఈడీ టీవీలు, మూడు హోండా యాక్టివా బైక్స్, తొమ్మిది కూలర్లు, 12 మిక్సీలు, 15 హోమ్ థియేటర్స్ బహుమతిగా అందిస్తామని తెలిపారు. బిగ్‌సీ షోరూం ప్రతినిధులు బాలాజీరెడ్డి, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభిమానుల సందడి

రాశీఖన్నాను చూసేందుకు వచ్చిన అభిమానులతో బిగ్‌సీ షోరూం ప్రాంతం కిక్కిరిసింది. షోరూం బయట ఏర్పాటు చేసిన వేదికపైకి ఎక్కి కిక్కిరిసిన అభిమానులకు రాశీఖన్నా అభివాదం చేశారు. అభిమానులను చూసి ఉప్పొంగిన ఉత్సాహంతో సెల్ఫీ దిగారు.

వైభవంగా లక్ష కుంకుమార్చన




లక్ష కుంకుమార్చన పూజలు చేస్తున్న అర్చకులు

తిరుపతి కల్చరల్: నగరంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శ్రీకామాక్షి అమ్మవారికి శుక్రవారం లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, సంకల్పంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు మొదటి విడత కుంకుమార్చన నిర్వహించారు. తర్వాత నైవేద్యం, హారతి ఇచ్చారు. తిరిగి సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు రెండో విడత కుంకుమార్చన చేపట్టారు. అనంతరం నివేదన, దీపారాధన, హారతి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే సాయంత్రం 6.30 నుంచి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు, దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారుల భక్తి సంగీతం, భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ స్థానిక ఆలయాల డిప్యూటీ ఈఓ సుబ్రమణ్యం, ఏఈఓ శంకర్‌రాజు, సూపరింటెండెంట్ ఓబుల్‌రెడ్డి, అర్చకులు ఉదయ గురుకుల్, స్వామినాథ్ గురుకుల్, మణివాస గురుకుల్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శరవేగంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు





కటౌట్ ఏర్పాటు పనులు, విద్యుత్ కటౌట్ల అలంకరణలకు ఏర్పాట్లు



వాల్ పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు కాణిపాకం ఆలయం శరవేగంగా ముస్తాబవుతోంది. ఈనెల 25 నుంచి 21 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు అనుబంధ ఆలయాల్లో సైతం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. దేవస్థాన ఈఓ పి.పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో కళాకారులు ముమ్మర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రధాన ఆలయం, కల్యాణోత్సవ, సుపథ, ఆన్వేటి మండపాలు, పశ్చిమ, రాజ, విమాన గోపురాలకు విద్యుద్దీపాలంకరణలు చేస్తున్నారు. స్వామి వారి కవచాలు, ఆభరణాలు శుభ్రం చేస్తున్నారు. ఆలయ ప్రాంగణం, పుష్కరిణి ప్రాంతం, బస్టాండ్ పరిసరాలు, దేవస్థాన సముదాయాల వద్ద దేవతా మూర్తుల కటౌట్‌లు, విద్యుత్ దీపాలంకరణల ప్రతిమల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

బ్రహ్మోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

వరసిద్ధి వినాయకస్వామి వారి బ్రహ్మోత్సవ వాల్ పోస్టర్‌లు దేశం నలుమూలలకు పంప నున్నట్లు ఆలయ ఈఓ పి.పూర్ణచంద్రరావు తెలిపారు. శుక్రవారం వరసిద్ధుని సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ప్రధాన ఆలయ ప్రాంగణంలో వాల్ పోస్టర్‌లను ఆలయ అధికారులు, ప్రజా ప్రతినిధుల బృందం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఈనెల 25నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఆహ్వానం పలికేందుకు వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను వాహనాల ద్వారా దేశం నలుమూలలకు పంపుతామని తెలిపారు. పూతలపట్టు, బంగారుపాళ్యం, చిత్తూరు బైపాస్ ప్రాంతాలలో ప్రత్యేక స్వాగత తోరణాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ భక్తులు కాణిపాకం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్‌లు స్వాములు, ప్రసాద్, అధికారులు రమేష్, చిట్టిబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి తిరుపతి సిటీ
www.sakshi.com
శనివారం 19-8-2017

సెల్ఫీ.. రాశీ

తిరుపతి అన్నమయ్య సర్కిల్‌లో అభిమానులతో కలిసి సెల్ఫీ తీసుకుంటున్న హీరోయిన్ రాశీఖన్నా



ప్రముఖ హీరోయిన్ రాశీఖన్నా శుక్రవారం ఆధ్యాత్మిక నగరంలో సందడి చేశారు. ఓ ప్రయివేటు కార్యక్రమానికి హాజరైన ఆమెను చూడడానికి అభిమానులు ఉత్సాహం చూపారు. తమ అభిమాన హీరోయిన్‌తో కలిసి సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. వారి ఉత్సాహాన్ని కాదనకుండా ఆమె ఫొటోలకు ఫోజులిచ్చారు. చిరునవ్వులు చిందిస్తూ హాయ్‌చెప్పి వెళ్లారు.

అహంకారానికి
న్యాయ సంకెళ్లు!

గిరిపుత్రులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కుట్రకు తెరలేపారు. వారి హక్కులను కాపాడాల్సిన అధికారులు కనికరం లేకుండా వ్యవహరించారు. అయినా అడవిబిడ్డలు కుంగిపోలేదు. న్యాయ దేవతపైనే నమ్మకం పెంచుకున్నారు. రెండు రోజులుగా శాంతియుత ఆందోళనకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు అహంకారానికి సంకెళ్లేస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. స్కావెంజర్స్ కాలనీ వాసుల్లో ఆనందం వెల్లువిరిసేలా చేసింది. గూడు పోతుందన్న గోడు తగ్గడంతో గిరిపుత్రులు ఊపిరి పీల్చుకున్నారు.

వివరాలు III లో



ప్రశాంతంగా ఆడుకుంటున్న స్కావెంజర్స్ కాలనీ వాసులు

రోగులకు రక్త'పరీక్ష'

- రుయాలో ఖరీదైన రక్త పరీక్షలు బంద్
- 50 రోజులుగా నిలిచిన టెస్ట్ కిట్ల సరఫరా
- పేద రోగులకు తప్పని తిప్పలు
- ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్న వైనం
- పట్టించుకోని అధికార యంత్రాంగం

తిరుపతి (అలిపిరి): రుయాలో నిరుపేదలకు అవస్థలు తప్పడం లేదు. వార్డులతో పాటు ఓపీ విభాగంలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు ఖరీదైన రక్త పరీక్షలు అందుబాటులో లేవు. వైద్యులు సూచించిన పరీక్షలను ప్రైవేట్ ల్యాబ్‌లో చేయించుకునే స్థోమత లేని వారు వైద్య సేవలు పొందకుండానే వెనుదిరగాల్సి వస్తోంది.

రోజుకు 200 మందికి రక్తపరీక్షలు

రుయాకు నిత్యం 1,200నుంచి 2వేలవరకు ఔట్‌పేషెంట్లు వస్తుంటారు. ఇన్ పేషెంట్లు విభాగంలో 750 మందికిపైగా వైద్య సేవలు పొందుతున్నారు. ఒక్క ఓపీ విభాగం నుంచే రోజుకు వివిధ పరీక్షల నిమిత్తం 200 మందికి పైగా రక్తపరీక్షల విభాగానికి వస్తుంటారు.

పలు రక్తపరీక్షలు బంద్

రుయా క్లీనికల్ ల్యాబ్‌లో పలు పరీక్షలకు సబంధించిన

మిగతా II లో



రుయా క్లీనికల్ ల్యాబ్ ప్రవేశ ద్వారం

తక్షణం చర్యలు తీసుకుంటాం

రుయా రక్త పరీక్షల ల్యాబ్‌లో కిట్లు అందుబాటులో వచ్చేలా తక్షణం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఏజెన్సీకి ప్రతిపాదనలు పంపాం. కిట్లు యుద్ధప్రాతిపదికన తెప్పిస్తాం. రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– డాక్టర్ సిద్ధానాయక్, సూపరింటెండెంట్, రుయా ఆస్పత్రి

రుయా అధికారుల నిర్లక్ష్యం పేద రోగులకు శాపంగా మారుతోంది. పెద్దాస్పత్రిలో ఖరీదైన రక్తపరీక్షల కిట్లు నిండుకుని 50 రోజులకుపైగా అవుతున్నా ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. కనీసం సంబంధిత ఏజెన్సీకి కబురు పంపలేదు. రక్తపరీక్షలు చేయించుకోవాలంటే రోగులు ప్రయివేటు క్లీనిక్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. అక్కడ పెద్ద మొత్తంలో చెల్లించలేక చాలా మంది వైద్యం చేయించుకోకుండానే వెనుదిరగాల్సిన దుస్థితి దాపురించింది.



తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉద యం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ
ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ
ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ
ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం
ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ
ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ
శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ
ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ
ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ
ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25
ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు





జానారెడ్డి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు దంపతులు, కే.రాములు, పక్కన రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో తెలంగాణ కాంగ్రెస్ ప్రతిపక్షనేత జానారెడ్డి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎస్సీ కమిషన్ సభ్యులు కే.రాములు ఉన్నారు. వీరికి రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

రోగులకు రక్త'పరీక్ష'

▶ Iవ పేజీ తరువాయి

టెస్ట్ కిట్లు లేకపోవడంతో పరీక్షలు నిలిపివేశారు. 50 రోజులుగా కిట్లను ఏజెన్సీ నుంచి అధికారులు తెప్పించుకోలేదు. ఆర్ఏ (రుమటాయిడ్ అర్థరైటిస్) టెస్ట్ కీళ్ల నొప్పులు ఉన్నవారికి నిర్వహించే రక్త పరీక్ష, వైడాల్ (విషజ్వరం) టెస్ట్, హెచ్‌బీఎస్ఏజీ(ఆపరేషన్‌కు ముందు) టెస్ట్, హెచ్‌సీబీ (వైరస్ నిర్ధారణ), ఆర్‌సీపీ (సిరియా యాక్టివ్ ప్రోటీన్, సీ–వైరస్ పచ్చకామెర్లకు సంబంధించిన) టెస్ట్‌లు పూర్తిగా ఆగిపోయాయి. ఆర్థో విభాగంలో అత్యంత కీలకమైన ఆర్ఏ పరీక్షకు సంబంధించిన కిట్లు రుయాలో లేకపోవడం ప్రయివేటు ల్యాబ్‌లకు బాగా కలిసి వస్తోంది.

అత్యవసరంగా తెప్పించుకునే వెసులుబాటు ఉన్నా..

రుయా ఆస్పత్రి అత్యవసర నిధుల నుంచి రక్త పరీక్షల కిట్లను తెప్పించుకునే వెసులుబాటు ఉంది. కానీ రుయా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా కిట్లు అయిపోయి 50 రోజులు గడుస్తున్నా ఏజెన్సీ సరఫరా చేస్తుందని మిన్నకుండిపోయారు. రుయా ల్యాబ్‌లోని టెక్నీషియన్లు చేసేది లేక వైద్యులు రాస్తున్న ఖరీదైన టెస్ట్‌లకు ఇక్కడ కిట్‌లు లేవని తిప్పి పంపుతున్నారు.

పిట్టగోడను ఢీకొన్న కారు



ప్రమాదానికి గురైన కారు

సాక్షి, తిరుమల: తిరుమల నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్ రోడ్డులో టీఎన్ 68 ఎస్ 3342 నంబరుగల కారు అదుపు తప్పి పిట్టగోడను ఢీకొంది. వినాయకస్వామి ఆలయ సమీప ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. దెబ్బతిన్న వాహనాన్ని ఘాట్‌రోడ్డు అటోమొబైల్ డీఐ భాస్కర్‌నాయుడు, సిబ్బంది తొలగించారు.

తుమ్మలగుంట
రైతు సేవలో రెవెన్యూ

తిరుపతి రూరల్: తుమ్మలగుంట పంచాయతీలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రాజగోపాల్, ఆర్ఐ జయంత్, వీఆర్ఓ నూతన్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది రెవెన్యూ రికార్డులతో పంచాయతీ కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉన్నారు. పలు భూసమస్యలపై రైతులు అధికారులకు విన్నవించారు.

కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా॥ 4.30 వరకు	సర్వదర్శనం
సా॥4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రమాణాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

తిరుమల సేవల వివరాలు / ఆదివారం

సేవ	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజల్‌సేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			



వీనుల విందుగా వయోలిన్ కచేరి



సాక్షి, తిరుమల: తిరుమల నాదనీరాజనం వేదికపై శుక్రవారం వయోలిన్ కచేరి వీనుల విందుగా సాగింది. తమిళనాడుకు చెందిన బి.రఘురామన్ బృందం ఈ కచేరి నిర్వహించింది. వాగ్గేయకారుల కీర్తనల్ని వయోలిన్‌పై పలికించి భక్తులను అలరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది కళాకారులకు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న రూపేంద్రనాథ్‌రెడ్డి



ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగులు

తిరుపతి రూరల్: నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి రూరల్ ఎంపీడీవో రూపేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అధికారులతో పాటు బ్యాంకర్లు పాల్గొన్నారు. నిరుద్యోగుల నుంచి విశేష స్పందన వచ్చింది. మండలంలో ఎస్సీ–119, బీసీ–67, కాపు –47, ఎస్టీ–7, మైనార్టీ–5 మొత్తం 245 యూనిట్లు మంజూరు అయ్యాయని ఎంపీడీఓ తెలిపారు. వీటి కోసం మండల వ్యాప్తంగా 1150 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని పేర్కొన్నారు. త్వరలో ఎంపికైన వారికి మంజూరు పత్రాలను పంపించనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డికి ఘన స్వాగతం



బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. శబరిమాల నుంచి తిరుగు ప్రయాణంలో శుక్రవారం చెవిరెడ్డి ఎయిర్‌పోర్ట్‌కు విచ్చేశారు. స్వాగతం పలికిన వారిలో జాక్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ అధ్యక్షుడు విజయరాఘవరెడ్డి, అలీ, భాగ్యరాజ్‌లు ఉన్నారు.

–తిరుపతి రూరల్

రాధికా మొబైల్స్‌లో వార్షికోత్సవ సంబరాలు



కొనుగోలు దారునికి బహుమతిని అందజేస్తున్న రాధికా మొబైల్స్ అధినేత ఆదివిష్ణు

తిరుపతి (అలిపిరి): తిరుపతి ఆర్‌సీ రోడ్డులోని రాధికా మొబైల్స్ వార్షికోత్సవ సంబరాలు జరుపుకుంటోంది. షోరూం ప్రారంభమై 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మొబైల్ కొనుగోలు చేసిన వారికి ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తోంది. ఈనెలాఖరు వరకు ఈ సంబరాలు జరగనున్నాయి. రాధికా మొబైల్స్ అధినేత ఆదివిష్ణు మాట్లాడుతూ షోరూం ప్రారంభమై 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తున్నట్లు తెలిపారు. సామ్‌సంగ్, వివో, ఒపో మొబైల్స్ కొనుగోలుపై టేబుల్ ఫ్యాన్, మిక్సీ, రైస్ కుక్క తదితర బహుమతులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పురప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలేరమ్మకు గాజుల అలంకారం




తిరుపతి కల్చరల్ : నగరంలోని అన్నారావు సర్కిల్ వద్ద వెలసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. పోలేరమ్మ తల్లికి అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. పరిమళభరిత పుష్పాలతో గాజుల అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం 10–30 నుంచి 12 గంటల వరకు రాహుకాల పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. దీపాలు వెలిగించి, ఆలయ ప్రదక్షిణ చేశారు. భక్తులకు పూజారి లక్ష్మీపతి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

మెడికల్ షాపులపై చర్యలు తీసుకోండి

తిరుపతి మెడికల్: జిల్లాలోని మెడికల్ షాపుల్లో నిబంధనలు పాటించడం లేదని, అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని నవసమాజ ఫెడరేషన్ (ఎన్‌ఎస్‌ఎఫ్) మెడికల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ నీలా విజయభాస్కర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు అనిల్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ మెడికల్ షాపులలో ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే యాంటీ బయాటిక్ మందులు ఇస్తున్నారన్నారు. తద్వారా ఉన్న రోగం మరింతగా ముదిరి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఫెడరేషన్ ద్వారా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

స్విమ్స్ డాక్టర్‌కు బెస్ట్ పేపర్ అవార్డు



డాక్టర్ రమ్యప్రియను అభినందిస్తున్న స్విమ్స్ డైరెక్టర్

తిరుపతి మెడికల్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రిలో న్యూక్లియర్ మెడిసిన్ సీనియర్ రెసిడెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్.రమ్యప్రియకి ప్రతిష్టాత్మకమైన 'ప్రొఫెసర్ ఆర్కాట్ గజరాజ్–బెస్ట్ పేపర్' అవార్డును అందించారు. ఈనేపథ్యంలో శుక్రవారం స్విమ్స్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో డాక్టర్ రమ్యప్రియను డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

దళితులను మభ్యపెట్టకండి

తిరుపతి సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం దళితులను మభ్యపెట్టే ప్రయత్నాలను తక్షణమే మానుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం తిరుపతి శాఖ అధ్యక్షుడు కాయం వెంకటరత్నం హితవు పలికారు. ఈమేరకు శుక్రవారం తిరుపతికి వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.శ్రీరాములును కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలను సమీక్షించాలని, వారికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో సంఘం రాష్ట్ర,నగర ప్రధాన కార్యదర్శులు చింతమాకుల పుణ్యమూర్తి, రాగిపాటి కృష్ణయ్య, నాయకులు ఉన్నారు.

సామాజిక సేవకు ప్రతిరూపం..పోలీస్ !



మాట్లాడుతున్న అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి

తిరుపతి రూరల్ : సామాజిక సేవకు ప్రతిరూపం పోలీస్ వ్యవస్థ అని తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతి పేర్కొన్నారు. తిరుపతి పోలీస్ శిక్షణ కళాశాలలో స్టైపండరీ క్యాడేట్ ట్రైనీ(సివిల్) పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. గుంటూరు అర్బన్, కృష్ణ, విజయవాడ సిటీ, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి 623 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పీటీసీ ప్రిన్సిపల్ సూర్యభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్పీ అభిషేక్ మొహ ంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భద్రత, రక్షణ, పరిశోధన, రోడ్డు భద్రత, ట్రాఫిక్ వంటి పలు చాలెంజ్‌లను పోలీసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, అందుకే తొమ్మిది నెలల ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో ఇండోర్, అవుట్‌డోర్ సబ్జెక్టులపై తర్ఫీదు పొంది మంచి నైపుణ్యం కలిగిన కానిస్టేబుల్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కాలంలో ఆధునిక పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ఆంగ్లభాష నైపుణ్యం, సాఫ్ట్ స్కిల్స్, ఫిజికల్ ఫిట్‌నెస్, మెంటల్ ఎబిలిటీ, పర్సనల్ డెవలప్‌మెంట్, ఆర్థిక, సైబర్ నేరాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్యభాస్కర్‌రెడ్డి తెలిపారు. తొమ్మిది నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శివానంద కిషోర్, డీఎస్పీ నాగరాజు, అల్లాబక్ష, రామరాజు, వరప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు పెద్దిరెడ్డి ఆత్మీయ వీడ్కోలు



అయ్యప్ప భక్తులకు ఆత్మీయ వీడ్కోలు పలికేందుకు రైల్వే వీఐపీ లాంజ్‌లో వేచి ఉన్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి అర్బన్: జిల్లాకు చెందిన కొందరు అయ్యప్ప భక్తులు శబరిమలై యాత్రకు వెళ్లేందుకు శుక్రవారం తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నా రు. వారికి పుంగనూరు ఎమ్మెల్యే డా క్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అయ్యప్ప మాలధారణలో ఉండి ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత కొ న్నేళ్లుగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి అయ్యప్ప దీక్ష చేపట్టడం, శబరిమలై దర్శనానికి వెళ్లడంతో పాటు అయ్యప్ప భక్తులకు తనకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసారి అయ్యప్ప భక్తుల కు రైల్వే శాఖ ద్వారా సేవలు ఏర్పా టు చేసి శబరిమలై యాత్ర సుఖమయంగా సాగేందుకు దోహదపడ్డారు.

శుభాకాంక్షలు



మంత్రి గల్లా అరుణకుమారి మనుమడు విక్రమాదిత్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తోన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. పక్కన అరుణకుమారితో పాటు ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

తిరుమలలో పలువురికి జరిమానా

తిరుపతి లీగల్: తిరుమలలో మద్యం తాగి వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి నేరాలకు పాల్పడిన పలువురికి రూ.11,750లు జరిమానా విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు శుక్రవారం తిరుమలక్యాంపు కోర్టులో తీర్పు చెప్పారు. తిరుమల వన్‌టౌన్, టూటౌన్, ట్రాఫిక్ పోలీసులు నేరాలకు పాల్పడినవారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

–చీటింగ్ కేసులో టీటీడీ మాజీ ఉద్యోగికి రిమాండ్

టీటీడీ గుర్తింపు కార్డుతో లడ్డూలను పొంది వాటిని లడ్డూల దళారి జి.వెంకటరమణారెడ్డికి ఇచ్చి అధికధరలకు బ్లాక్‌లో విక్రయించిన కేసులో తిరుపతి ఎంఆర్‌పల్లికి చెందిన పి.మునిమోహన్‌రెడ్డికి ఈనెల 31వతేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. అతనిపై తిరుమల ఏవీఎస్‌వో శ్రీనాథ రెడ్డి తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మునిమోహన్‌రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

నీతి ఆయోగ్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

తిరుపతి సెంట్రల్: కేంద్ర ప్రభుత్వం నియమించిన నీతి ఆయోగ్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఏపీ టెంపుల్స్ ఎంప్లాయిస్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేబూరు రత్నకుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన శుక్రవారం తిరుపతిలో విలేకరులతో మాట్లాడారు. నీతి ఆయోగ్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అంశాలపై వివరించారు. నీతి ఆయోగ్ కమిటీ కేవలం దేశంలోని బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా సలహాలు ఇవ్వడం తప్ప, సాధారణ ప్రజలకు పనికొచ్చే సలహాలను ఏమాత్రం ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కార్మిక విధానాలు, చట్టాలను అభాసుపాలు చేసేలా ఈకమిటీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. వ్యవసాయ ఉత్పత్తులమీద పన్ను విధించాలని ప్రకటించినపుడు కేంద్ర ప్రభుత్వం బహిరంగంగానే ఖండించిందంటే నీతి ఆయోగ్ విధానాలు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ ఈనెల 21న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమణయ్య, ఏడి భోజరాజు పాల్గొన్నారు.

అహంకారానికి న్యాయ సంకెళ్లు!

తిరుపతి తుడా: స్కావెంజర్స్ కాలనీ వాసులకు న్యాయం స్థానం అండగా నిలిచింది. రాష్ట్రంలో తొలిసారిగా సంచలన తీర్పు వెలువరించింది. స్కావెంజర్స్ కాలనీ వాసుల జోలికి వెళ్లి బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయించాలని చూస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీచేసింది. దీంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. తమను ఎక్కడ ఇళ్ల నుంచి గెంటేస్తారో అని ఇన్నాళ్లూ దిగాలుపడ్డ గిరిజనులకు న్యాయస్థానం ఉత్తర్వులు కొండంత బలాన్నిచ్చాయి. తమ ఇళ్లను కాపాడుకునేందుకు రెండు రోజులుగా కంటి మీద కునుకులేకుండా రాత్రింబవళ్లూ రోడ్డుపై కాపాలా కాశారు. కూలిపనులు వదులుకొని చంటిబిడ్డలను చంకన వేసుకుని మండుటెండలోనూ మహిళలు రోడ్డుపై బైఠాయించారు. వీరి గోడుపై న్యాయస్థానం స్పందించింది. వారికి అండగా నిలిచింది.

న్యాయం గెలిచింది

మా ఇళ్లు ఎక్కడ కూల్చేస్తారో అని భయపడిపోయాం. తిండీతిప్పలు లేకుండా కంగారు పడ్డాం. యానాదులైన మాకు న్యాయస్థానం అండగా నిలిచింది. చాలా సంతోషంగా ఉంది.

–గీత, స్కావెంజర్స్ కాలనీ

స్కావెంజర్స్ కాలనీపై హైకోర్టు స్టేటస్ కో

తిరుపతి లీగల్: తిరుపతిలోని స్కావెంజర్స్ కాలనీలోని ప్రజలను కార్పొరేషన్ అధికారులు ఖాళీ చేయించడాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు నిలుపుదల చేస్తూ స్టేటస్‌కో ఉత్తర్వులు జారీచేసినట్టు బాధితుల్లో ఒకరైన రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి స్కావెంజర్స్ కాలనీలో సుమారు 700 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఆ కుటుంబాలను అక్కడ నుంచి మార్చి వారికి బహుళ అంతస్తుల భవన నిర్మాణాల్లోకి మార్చాలని ఉద్దేశంతో తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు కాలనీలోని ఇళ్లను ఖాళీ చేయించేందుకు భారీగా పోలీసు బలగాలతో ప్రయత్నించారు. దీనిపై కాలనీలోని 69 మంది హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ, చిత్తూరు జిల్లా కలెక్టర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఏఐటీయూసీ నాయకుడు తులసేంద్ర, స్కావెంజర్స్ కాలనీకి చెందిన పుష్పావతిలను ప్రతివాదులుగా 69 మందిని పేర్కొన్నారు. పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు యథాతథ (స్టేటస్‌కో) స్థితిని అమలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలనీలోని ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగులను మున్సిపల్ అధికారులు ఖాళీ చేయించకూడదంటూ తిరుపతి నాలుగో అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ కోర్టు జడ్జి జి.రాంగోపాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.








కళా..దశకం..భళా!

భరతనాట్య కళానికేతన్ దశమ వార్షికోత్సవాన్ని శుక్రవారం మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తమకు కళా విద్యను నేర్పిన అంతర్జాతీయ నృత్య కళాకారుడు ఎంవీ.నరసింహాచారిని స్మరిస్తూ భరతనాట్య కళానికేతన్ వారు సంస్థ వార్షికోత్సవంలో నృత్య నివేదన చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ గురువుల పట్ల గౌరవభావంతో మెలగాలన్నారు. అనంతరం గురువు సతీమణి ఎంవీ.వసంతలక్ష్మి(చెన్నై) మాట్లాడారు. భరతనాట్య కళానికేతన్ ప్రతినిధులు శ్రీనివాస్, ధనుశ్రీ తమ గురుపత్ని ఎంవీ.వసంతలక్ష్మి ని, ముక్తేశ్వరరావును ఘనంగా సత్కరించారు. భారతనాట్య కళానికేతన్ ఆధ్వర్యంలో గురువు నరసింహాచారి శిష్యుల భరతనాట్య ప్రదర్శన, గానామృతం అదరహో అనిపించాయి. కార్యక్రమంలో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల రిటైర్డ్ అధ్యాపకుడు దేవేంద్రపిళ్లై, ప్రొఫెసర్ ద్వారంలక్ష్మి, టీటీడీ ఈ మార్కెటింగ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ సత్యం పాల్గొన్నారు.

– తిరుపతి కల్చరల్





శ్రీవారి సేవలో నూతన మార్పులు

–జేఈఓ కేఎస్.శ్రీనివాసరాజు

సాక్షి, తిరుమల : శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత ఉన్నతమైన ప్రమాణాలతో అత్యుత్తమ సేవలందించేందుకు శ్రీవారి సేవా విభాగంలో నూతన మార్పులు తీసుకురానున్నట్టు టీటీడీ తిరుమల జేఈఓ కేఎస్.శ్రీనివాసరాజు తెలిపారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహం సమావేశ మందిరంలో శుక్రవారం శ్రీవారి సేవ విభాగంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సంవత్సరం పొడువునా శ్రీవారి సేవకులు భక్తులకు తమ వంతు సేవలందిస్తున్నారన్నారు. సాధారణ రోజుల్లో రోజుకు 1,500 మంది, విశేష పర్వదినాల సమయంలో 3 వేల మందికిపైగా సేవకులు టీటీడీలోని వివిధ విభాగాల్లో విశేష సేవలు చేస్తున్నారన్నారు. శ్రీవారి సేవకు అనుబంధంగా 2012, ఆగస్టు 17న పరకామణి సేవ, 2013 జనవరి 13న లడ్డూ ప్రసాద సేవలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. తిరుపతిలోని స్థానికాలయాల్లోనూ శ్రీవారి సేవకులు సేవలందిస్తున్నట్టు చెప్పారు. టీటీడీ అవసరాలకు తగ్గట్టు సేవకులు రావాల్సి ఉందని, భవిష్యత్‌లో శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆయా విభాగాల్లో శ్రీవారి సేవకులు ఎంతమంది అవసరమోగుర్తించి ఆ మేరకు కేటాయిస్తున్నట్టు చెప్పారు. టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు త్వరలో శ్రీవారి ఆలయంలో 'ఆలయ స్వచ్ఛ సేవ' (ఫ్లోర్ క్లీనింగ్)ను ప్రవేశపెట్టేందుకు యోచిస్తున్నట్టు తెలిపారు. శ్రీవారి సేవకుల నుంచి ముందుగా అంగీకారం తీసుకుని ఈ సేవకు వినియోగిస్తామని, ఆరోగ్యశాఖాధికారిణి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయంలో సేవలు అందించాల్సి ఉంటుందని



అధికారులతో సమీక్షిస్తున్న జేఈఓ కేఎస్ శ్రీనివాసరాజు

తెలిపారు. మరో మూడు నెలల్లో నూతన శ్రీవారి సేవాసదన్ భవనాన్ని ప్రారంభించి, సేవకులకు మరింత మెరుగైన బస కల్పిస్తామని, శిక్షణ కార్యక్రమాలు మెరుగుపరుస్తామని వివరించారు. సమావేశంలో ట్రాన్స్‌పోర్టు జీఎం శేషారెడ్డి, టీటీడీ డెప్యూటీ ఈవోలు కోదండరామారావు, సాగి వేణుగోపాల్, వెంకటయ్య, ఝాన్సీ, హరీంద్రనాథ్, ప్రజాసంబంధాల అధికారి టి.రవి, వీఎస్ఓ రవీంద్రారెడ్డి, ఆరోగ్యశాఖాధికారి శర్మిష్ట, క్యాటరింగ్ అధికారి జీఎల్ఎన్ శాస్త్రి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో శ్రీవారి సేవకులు నమోదు ప్రారంభం

తిరుపతిలోని విష్ణునివాసంలో గల శ్రీవారి సేవ కార్యాలయంలో శుక్రవారం నుంచి కంప్యూటర్ ద్వారా శ్రీవారి సేవకులు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఇది వరకు సేవకులు వివరాలను మాన్యువల్‌గా నమోదు చేసేవారు. తిరుపతిలో సేవలందించిన శ్రీవారి సేవకులు తిరుమలకు వెళ్లిన తర్వాత తిరిగి నమోదు చేసుకునే అవసరం లేకుండా ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

బంగారు భక్తులు

సాక్షి,తిరుమల తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం సామాన్య భక్తుల నుంచి అపరకుబేరులు వరకు క్యూకడుతుంటారు. శుక్రవారం మధ్యప్రదేశ్ రత్నల్ నుంచి సుభాష్‌సోని తమ కుటుంబంలోని 12 మంది నిలువెత్తు బంగారు ఆభరణాలు ధరించి వచ్చారు. వీరు స్వతహాగా బంగారం వ్యాపారం చేస్తుంటారు. తమ వ్యాపారం మరింత వృద్ధి చెందాలనే సంకల్పంతో శ్రీవారి, అమ్మవార్ల బంగారు మూర్తులతో కూడిన ఆభరణాలు ధరించి తిరుమలకు రావడం వారి సంప్రదాయం. ప్రతి మూడు నెలలకోసారి



భారీగా బంగారు ఆభరణాలు ధరించిన భక్తులు

వారు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తుంటారు. శుక్రవారం వీరు ఉదయాస్తమాన సేవల్లో శ్రీవారిని దర్శించుకున్నారు.

తిరుమలలో దర్శన దళారీ అరెస్ట్

– దళారుల్ని నమ్మి భక్తులు మోసపోవద్దు: వీఎస్‌వో సదాలక్ష్మి

సాక్షి, తిరుమల : కానిస్టేబుల్ పేరుతో తిరుమలలో శ్రీవారి దర్శన టికెట్లు ఇప్పిస్తానని మోసం చేసే ఓ దర్శన దళారీ శుక్రవారం పట్టుబడ్డాడు. టీటీడీ విజిలెన్స్ వింగ్ వీఎస్‌వో సదాలక్ష్మి మీడియాకు తెలిపిన వివరాలు మేరకు.. తిరుపతికి చెందిన మధుశేఖర్ కొంత కాలంగా దర్శన టికెట్లు ఇప్పిస్తూ భక్తులను మోసం చేసేవాడు. ఇందులో భాగంగా తాను పోలీసు కానిస్టేబుల్ అనిచెప్పి భక్తులను నమ్మించి, తర్వాత వారిచ్చిన నగదు తీసుకుని ఉడాయించేవాడు. ఇదేతరహాలో గురువారం హైదరాబాద్ హేమంత్‌కుమార్‌కు చెందిన ఓ భక్తుడి వద్ద రూ.20 వేలు నగదు తీసుకుని ఉడాయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విజిలెన్స్‌వింగ్ విభాగం అధికారులు సీసీటీవీ పుటేజీలో దళారిని గుర్తించారు. అదే దళారి శుక్రవారం ఉదయం జేఈవో కార్యాలయ సమీపంలో తచ్చాడుతూ కనపించాడు. అతన్ని విజిలెన్స్ ఏవీఎస్‌వో రామచంద్రయ్య, సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద రూ.21వేలు నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.



దళారిని విచారిస్తున్న విజలెన్స్ వింగ్ వీఎస్ఓ సదాలక్ష్మి

దళారులను నమ్మిమోసపోవద్దు : వీఎస్ఓ సదాలక్ష్మి

దర్శన టికెట్లు ఇప్పిస్తానని నమ్మబలికే దళారులను నమ్మి మోసపోవద్దని టీటీడీ విజిలెన్స్ వింగ్ వీఎస్ఓ సదాలక్ష్మి అన్నారు. శ్రీవారి దర్శన టికెట్లు కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే విక్రయిస్తారన్నారు. సిఫారసు లేఖలపై ఇచ్చే టికెట్లు కూడా టీటీడీ నిబంధనల ప్రకారమే కేటాయింపులు ఉంటాయన్నారు. తిరుమలకు రాకముందే భక్తులు ముందు జాగ్రత్తగా టికెట్లు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకుని రావటం మంచిదని గుర్తుచేశారు.



ఉర్దూ ఖాళీశాల



ఉర్దూ విద్యపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. రాష్ట్రంలో రెండవ అధికార భాషగా ఉన్న ఉర్దూ మీడియం పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోంది. పేరుకే ఉర్దూ కళాశాలలు ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైంది. నాలుగు సంవత్సరాలుగా గెస్ట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేదు. మూడు నెలలుగా పోస్టులు భర్తీకీ నోచుకోకపోవడంతో విద్యార్థుల చదవులు దెబ్బతింటున్నాయి. ఈ ఏడాదికి సంబంధించి ఇంత వరకు పాఠ్య పుస్తకాల పంపిణీ కాలేదు.

- నాలుగేళ్లుగా గెస్ట్‌లెక్చరర్లకు అందని జీతాలు
- మూడునెలలుగా కళాశాలల్లో భర్తీకినోచుకోని పోస్టులు
- ఇంకా అందని పాఠ్య పుస్తకాలు
- దెబ్బతింటున్న విద్యార్థుల చదువులు
- కళాశాలల్లో అరకొర వసతులే

గుర్రంకొండ: ప్రభుత్వం ఉర్దూ కళాశాలలు ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2012–13 ఏడాదికి సంబంధించి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో 40 ఉర్దూ మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసింది. మన జిల్లాలో రెండు కళాశాలలను ఏర్పాటు చేశారు. అందులో ఒకటి గుర్రంకొండలో, మరొకటి మహల్‌లో ఏర్పాటు చేశారు.రాష్ట్రంలోనే రూ.1.15కోట్లతో సొంత భవనం గుర్రంకొండలో నిర్మించారు. మహల్ లో ఇప్పటికీ కళాశాల ఉర్దూ జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్నారు. రెండు కళాశాలల్లో సుమారు 300మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాక వైఎస్సార్ జిల్లా రాయచోటి నుంచి విద్యార్థినీ, విద్యార్థులు ఈ కళాశాలల్లో చదువుకుంటున్నారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో మొదటిసారిగా ఉర్దూ కళాశాలలో బైపీసీ ఇంగ్లిషు మీడియం గుర్రంకొండలో ప్రారంభించడం గమనార్హం.

గెస్ట్ లెక్చరర్ల ఆకలికేకలు

నాలుగేళ్లుగా ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ (అతిథి) లెక్చరర్లకు ప్రభుత్వం ఇంతవరకు జీతాలు మంజూరు చేయలేదు. గత ఏడాది నుంచి పనిచేస్తున్న పలువురు గెస్ట్ అధ్యాపకులకు జీతాలు అందక పోవడంతో ఆకలికేకలతో అల్లాడుతున్నారు. ఒక్కో గెస్ట్ లెక్చరర్‌కు నెలకు రూ.10 వేలు వంతున జీతం చెల్లించాల్సి ఉంది. నిబంధనల మేరకు కళాశాలలు జూన్ నెలలో ప్రారంభమవుతాయి. గెస్ట్ లెక్చరర్లను మాత్రం అక్టోబరు ఒకటి నుంచి విధుల్లోకి తీసుకుంటారు. వీరి బోధనా పరిమితి ఫిబ్రవరితో ముగుస్తుంది. అంటే ఏడాదిలో కేవలం ఐదునెలలు మాత్రమే వీరితో పనిచేయించుకుంటారు. దీంతో పలువురు గెస్ట్ లెక్చరర్లు కడుపులు మాడ్చుకుని విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఫిబ్రవరి తరువాత విద్యార్థులు పరీక్షలు రాసే వరకు మళ్లీ గెస్ట్‌లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉంటాయి. ఒకవేళ వారు పనిచేసినా జీతాలు మాత్రం రావు.

చాలా పోస్టులు ఖాళీ

నిబంధనల మేరకు ప్రతి కళాశాలలో 24మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉండాలి, గుర్రంకొండలో ప్రస్తుతం ఒక రెగ్యులర్ ప్రిన్సిపల్, ఐదుగురు కాంట్రాక్ట్ అధ్యాపకులు, ఆరుగురు గెస్ట్‌లెక్చరర్ల పోస్టులు ఉన్నాయి. ఫిజికల్‌డెరెక్టర్, లైబ్రేరియన్, కంప్యూటర్ ఆపరేటర్, వాచ్‌మెన్, అటెండర్,స్వీపర్‌తో పాటు ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

దెబ్బతింటున్న చదువులు

ఏళ్ల తరబడి గెస్ట్ లెక్చరర్లకు జీతాలు చెల్లించక పోవడంతో పలువురు మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యా సంవత్సరానికి సంబంధించి అక్టోబర్‌లో ఒకేసారి అర్ధ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ నుంచి సెప్టెంబర్ 30 వరకు గెస్ట్ లెక్చరర్ల పోస్టులు భర్తీచేయకపోవడంతో నాలుగు నెలల పాటు ఆయా పోస్టులకు సంబంధించి తరగతులు జరగవు. అలాంటప్పుడు వారు అర్ధ సంవత్సరం పరీక్షలు ఎలా రాయగలుగుతారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మూలిగే నక్కపై తాటి కాయ పడిందన్న చందంగా అసలే లెక్చరర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఈ ఏడాది ఇంతవరకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు కూడా పంపిణీ చేయలేదు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడునెలలు గడుస్తుండడంతో పూర్వ విద్యార్థుల నుంచి నోటుపుస్తకాలు తీసుకుని చదువుకుంటూ విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. నెలరోజుల్లో అర్ధ సంవత్సరం పరీక్షలు రానుండగా పాఠ్య పుస్తకాలు అందక, అధ్యాపకులు లేక, బోధనేతర సిబ్బంది లేక మొక్కుబడిగా కళాశాలలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

గణితం ఇంతవరకు చెప్పలేదు



గణితం సబ్జెక్టును కళాశాలలో ఇంతవరకు బోధించలేదు. అధ్యాపకులు లేక ఇబ్బంది పడుతున్నాం. అక్టోబర్ వరకు గెస్ట్‌లెక్చరర్లు రారు. దీంతో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి క్లాసులు జరగడం లేదు. అధ్యాపకులను నియమించాలి. **- కలీముల్లా, ఎంపీసీ సెకండియర్, గుర్రంకొండ**

పాఠ్య పుస్తకాలు ఇవ్వలేదు



కళాశాల ప్రారంభమై మూడునెలలు గడుస్తున్నా ఇంతవరకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదు. గత ఏడాది చదువుకున్న విద్యార్థుల వద్ద నోటు పుస్తకాలు తీసుకుని చదువుకుంటున్నాం. అక్టోబర్‌లో అర్ధ సంవత్సర పరీక్షలు రాయాల్సి ఉంది. చదవులు సాగడంలేదు. **- సాహెబ్‌వలీ, బైపీసీ మొదటి సంవత్సరం, గుర్రంకొండ**

కడపు మాడ్చుకుని పనిచేస్తున్నాం



గత ఏడాది నుంచి కడుపుమాడ్చుకొని గెస్ట్‌లెక్చరర్‌గా పనిచేస్తున్నాం. సంవత్సరంలో ఐదునెలలే పని వేతనాలుగా లెక్కిస్తారు. పోనీ అద్దైనా నెలనెలా ఇస్తారంటే ఇవ్వరు. నెలకు రూ.10 వేలు జీతం అన్నారు. కళాశాలలు ప్రారంభించినప్పటినుంచి ఇంతవరకు ఒక్కరికి కూడా ఒకనెల జీతాన్ని ప్రభుత్వం మంజూరు చేయలేదు.

- సయ్యద్‌బాషా, కామర్స్ గెస్ట్ లెక్చరర్

SAVE URDU

● ఎన్.మురళి, చిత్తూరు





నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

World Photography Day దృశ్యం

Click.. Click.. Click..

ప్రత్యేక రంగంగా గుర్తించాలి



ఫొటోగ్రఫీ వృత్తిగా వేలాది మంది జీవనం సాగిస్తున్నారు. ఫొటో గ్రఫీని ఒక ప్రత్యేక రంగంగా గుర్తించి సదుపాయలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఫొటోగ్రఫీ కార్మికులకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలి. ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు వంటివి కల్పించాలి.

- పి.మోహన్‌రాజ్, అధ్యక్షుడు, తిరుపతి, తిరుమల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్, తిరుపతి






50 ఏళ్లకు పైగా ఇదే వృత్తిలో ..

50 ఏళ్లకుపైగా ఫొటో స్టూడియోను నిర్వహిస్తున్నా.. పదేళ్ల వయస్సులోనే ఫొటోగ్రఫీ నేర్చుకునిఇదే వృత్తిగా జీవనం సాగిస్తున్నాను. నేటి సాంకేతిక ప్రపంచంలో ఫొటో ప్రింట్ ఖరీదై పోయాయి. స్టూడియోల నిర్వహణ భారంగా మారుతోంది. ఫొటో గ్రాఫర్స్‌కు ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి.

ఎస్.రాజా, రాజా ఫొటో స్టూడియో, తిలక్‌రోడ్డు, తిరుపతి

● ఫొటోలు : ఐ. సుబ్రమణ్యం, తిరుపతి





● మోహనకృష్ణ, తిరుమల

ఫొటోగ్రఫీలో సాంకేతికత విప్లవాత్మక మార్పులు తెస్తోంది. భుజాన మోసుకుని.. సూర్యుని వెలుగులో ఫొటోలు తీసే ఫీల్డ్ కెమెరాల శకం నుంచి అరచేతిలో ఇమిడిపోయే డిజిటల్ కెమెరాల్లో సెల్ఫీలు బంధించే స్థాయికి సాంకేతికత అభివృద్ధి చెందింది. కెమెరా సెల్ ఫోన్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అత్యాధునిక సాంకేతికతతో పాటు హైరెజల్యూషన్ లెన్స్ ఉంటుండడంతో నేటి యువతరం సెల్ఫీ కెమెరాలతో మురిసిపోతున్నారు.

–తిరుపతి కల్చరల్